ఔట్సోర్సింగ్ ఉద్యోగిని కొట్టిన నిందితురాలు అరెస్ట్ : వరంగల్ ఏసీపీ

నవతెలంగాణ-వరంగల్

ఎంజీఎంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగినిని కొట్టిన నిందితురాలిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వరంగల్ ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం బిల్ల సుమలత అనే మహిళ 15 ఏండ్ల నుండి ఎంజీఎం లో ఔట్సోర్సింగ్గా రెండు సంవత్సరాల నుంచి పేషెంట్ కేర్గా ఉద్యోగం చేస్తున్నది. ఈ క్రమంలో 9 సెప్టెంబర్ 2024 మధ్యాహ్నం షిఫ్ట్ విధులలో భాగంగా ఎంజీఎం బయో మెట్రిక్ తంబ్ పెడుతుం డగా ఆలకుంట్ల రాజమ్మ సదరు ఉద్యోగిని అయిన బిళ్ళ సుమలతను అడుకుంది. రూ.2లక్షల లంచం ఇస్తావా, ఈజీవో తీసుకొచ్చింది తానే అని అంటూ ఒకవేళ రూ. 2 లక్షలు ఇవ్వకుం టే చంపేస్తానని బెదిరించింది. నిందితురాలు తెచ్చుకున్న చైనుతో సుమలతను విచక్షణ రహితంగా కొట్టింది. సదరు ఉద్యోగినికి అపెండిక్స్ ఆపరేషన్ అయి తొమ్మిది కుట్లు పడి బాధపడు తున్నా కూడా పొట్టపై దాడి చేసింది. ఆమె వద్ద ఉన్న రూ. 10వేలు లాక్కొని ఆమె మొబైల్ ను కింద పారేసింది. సదరు బిళ్ళ సుమలత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితురాలైన ఆలకుంట్ల రాజమ్మను అరెస్టు చేశారు. ఆమె నుండి రూ. 1000, నేరంకు ఉపయోగించిన చైన్ను స్వాధీనం చేసుకుని, రాజమ్మను రిమాండ్ కు తరలించినట్టు ఏసీపీ తెలిపారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి

చెరువుల ఆక్రమణల పరిరక్షణ కమిటీ చైర్మన్ పి లక్ష్మణ్

నవతెలంగాణ-వరంగల్

వినాయకుల నిమజ్జనానికి 9 చెరువులను శుభ్రం చేయాలని చెరువుల ఆక్రమణ పరిరక్షణ కమిటీ చైర్మన్ పెరుమల్ల లక్ష్మణ్ అన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం అదనపు కమిషనర్ రాజేందర్రెడ్డికి కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో రంగ సముద్రం, చిన్న వడ్డేపల్లి చెరువు, మట్టవాడ కోట చెరువు, కట్టమల్లన్న చెరు వు,బేస్తం చెరువు,దామెర చెరువు, ఖిలావరంగల్ అగర్తల, బంధం చెరువు, భద్రకాళి చెరువులు ఉన్నాయని అన్నారు. అందులో గుర్రపు డెక్క పెరిగి అపరిశుభ్రంగా మారి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం చేయడానికి గ్రేటర్ పరిధి పలు కాలనీల నుంచి వాహనాలలో వస్తారని, రాత్రి సమయంలో చెరువు వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అలాగే గుర్రపు డెక్కను తొలగిం చాలని కోరారు. చెరువుల నాళాలపై అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని అన్నారు. ఎఫ్టిఎల్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు పోతన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి : సీడీపీఓ



నవతెలంగాణ-నల్లబెల్లి

గర్భిణీలు, బాలింతలు బిడ్డ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని సీడీపీఓ మధురిమ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన పోషణ మాసం, ఆశా డే కార్యక్రమంలో సీడీపీఓ పాల్గొని పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. పిల్లలలో వయసుకు తగిన బరువు, ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలకు పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. అనారోగ్య సమస్యలు ఉన్న పిల్లలను అంగన్వాడి టీచర్లు గుర్తించి మెరుగైన పరీక్షలు నిర్వహించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అవసరమైతే పోషకాహార పునరావాస కేంద్రంకు పంపించాలని అన్నారు. వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో ఐఈసి క్యాంపెయిన్ లో భాగంగా హెచ్ఐవి, ఎయిడ్స్ పై క్లస్టర్ లింక్ వర్కర్ వీరన్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పూర్తి వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1097లో సంప్రదించాలని అన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల వివరాలను గోప్యంగా ఉంచాలని సూచించారు. షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధి ప్రశాంతి మాట్లాడుతూ బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ శ్రీదేవి, హేమలత, పిహెచ్ఎన్ కోమల, హెచ్వి హబ్సిబా, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం తగదు

డివిజనల్ పంచాయతీ అధికారి కుంట రాజీవ్ కుమార్

నవతెలంగాణ-ఖానాపురం

గ్రామాలలో రోజువారీగా పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ కార్యదర్శులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని నర్సంపేట డివిజనల్ పంచాయతీ అధికారి కుంట రాజీవ్ కుమార్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ సరిచూసుకొని తప్పిదాలు ఉంటే సరి చేసుకోవాలని అన్నారు. 13వ తేదీన గ్రామపంచాయతీ కార్యాలయంలో డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్లను ప్రచురించాలని సూచించారు. గ్రామాలలో పన్నులు తక్షణమే వసూలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు.గ్రామాలలో రోజువారీగా నిర్వహించిన పనులను పంచాయతీ గ్రూపులలో ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఈగల భారతి, ఎంపీఓ అంబటి సునీల్ రాజ్, కార్యదర్శులు అబేదా బేగం, స్రవంతి, మాలతి, సుప్రజ, కల్పన, అనిత, శ్యామల, దోమల రజిత, సురేష్, యుగేందర్, బాలు, భరత్, రాంబాబు, సుధాకర్తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

బుధవారం సెప్టెంబర్ 11, 2024

మాజీ కార్పొరేటర్కు ఎమ్మెల్యే ఘన నివాళి

నవతెలంగాణ - పర్వతగిరి



వరంగల్ మాజీ కార్పొరేటర్ పిన్నింటి దశరథ రామారావు ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా మంగళవారం ఆయన దశదిన కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మంగళవారం సందర్శించి మతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ,ఎస్టీ సెల్ మండల కన్వీనర్ బా నోతు భాస్కర్ నాయక్,మరియు జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మహిళ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీరనారి ఐలమ్మ జీవితం అందరికీ ఆదర్శం

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ













తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రణమాల అన్నారు. ఐద్వా వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎసిరెడ్డినగర్లో జిల్లా ఉపాధ్యక్షురాలు ఠాగూర్ భవాని అధ్యక్షతన ఐలమ్మ 39వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రత్నమాల మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం పాలకులను ఎదిరించి విసునూరి రామచంద్ర రెడ్డి గుండాలను తరిమికొట్టి తన భూమితో పాటు పేదల భూములను రక్షించిన ఐలమ్మ పోరాటం ఆదర్శనీయమన్నారు. దొరల పాలనను ఎదిరించి ఐలమ్మ పోరాడారాని గుర్తు చేశారు. ఆంధ్ర మహాసభ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, బీఎన్ రెడ్డి, మల్లు స్వరాజ్యంను ఆశ్రయించి తాను పండించిన పంటను ఇంటికి చేర్చుకుందన్నారు. దొరల క్రూరత్వాన్ని ఎదిరించి, ప్రజలందరిని మమేకం చేసి ఐలమ్మ చేసిన పోరాటాన్ని మహిళ లోకం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు పూరెళ్ల రాధా, సింగారపు మమత, సునిత, స్వరూప, రాధిక, అరుణ, మమత, మౌనిక, శ్రీలత, రమ, ఎస్తేరా, రజిత, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ

నర్సంపేట : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగించిన తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటంలో వీర వనిత చాకలి ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ... తెలంగాణ పోరాటంలో చాకలి ఐలమ్మ అలుపెరగని ఆయుధమై కదిలిన ధీర వనిత అన్నారు. దొరల గుండెలపై సింహ స్వప్నమై గర్జించిన విప్లవ వీరనారని కొనియాడారు. మహిళ చైతన్యానికి సూర్తినించారన్నారు. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాల కృష్ణ, కందికొండ రాజు, నాయకులు తెలకపెల్లి లక్ష్మీనారాయణ, నిమ్మలబోయిన రమేష్, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, కలకోట అనిల్, జగన్నాధం కార్తీక్, ఉదయగిరి నాగమణి, కలకోట అనిల్, బీ.లక్ష్మీ, గణిపాక ఇంద్ర, దాసరి నరేష్, ఐటిపాముల వెంకన్న, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

పర్వతగిరి : వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద గ్రామంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె పోరాట పటిమను, ధైర్య సాహసాలను కొనియాడారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, రజక సంఘం అధ్యక్షులు మునుకుంట్ల సూరయ్య మాజీ సర్పంచ్ మాలోత్ వెంకన్న మాజీ నీటి తీరువా చైర్మన్ తక్కలపల్లి ఉపేందర్ రావు,మాజీ దేవస్థానం చైర్మన్ ఏరుగొండ వేణుగోపాలరావు, మాజీ వార్డు సభ్యులు పిట్టల రాజు, సీనియర్ నాయకులు కక్కర్ల ఆగయ్య, మూల లచ్చయ్య,మునుకుంట్ల రాజేష్, గడ్డల పూర్ణచందర్, నాంపల్లి హరీష్, నిమ్మనబోయిన సదానందం,తాటికాయల కష్ణంరాజు, అనిల్ కుమార్ సామాజిక కార్యకర్త బిట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ ను ఉద్యమ స్ఫూర్తిగా తీసుకోవాలి

పర్వతగిరి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలను స్ఫూర్తిగా తీసుకోవాలని నెక్కొండ గ్రామీణ హిత కారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,చింత నెక్కొండ బ్రాంచ్ అధ్యక్షుడు గటిక మల్లయ్య కొనియాడారు. పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామంలో మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిత కారిణి సేవా సంఘం చింత నెక్కొండ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ దబ్బెట నరసింహులు, నాగెల్లి ఉప్పలయ్య గటిక స్వామి, యాలాద్రి,సూరయ్య, కొమ్మాలు,సాయిలు, సాంబయ్య, ఐలయ్య, కిషన్నాయక్, రవి, భిక్షపతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : పోరాట యోధురాలు, వీరవనిత , గడీల పాలనకు ఎదురొడ్డు నిలిచి పోరాడిన చాకలి (చిట్యాల) ఐలమ్మ పోరాటస్ఫూర్తితో యువతరం పోరాటాలు కొనసాగించాలని రామరపు వీరస్వామి, మాజీ సర్పంచ్ పరకాల భిక్షం అన్నారు. నెక్కొండలోని హైస్కూల్ కూడలిలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి నెక్కొం డ రజక సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు. చాకలి ఐలమ్మ లాంటి మహనీయులనీ నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రామారపు రాము, రామారపు విజేందర్, రామారపు విజయ్, రామరపు సుమన్, బొడ్డుపల్లి రాజు, బండి రామస్వామి, మోరపాక విజేందర్, బండి నరేష్, పొట్లపల్లి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విప్లవ ధ్రువతార

రాయపర్తి : వీరనారి చాకలి ఐలమ్మ విప్లవ ధ్రువతార అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్రెడ్డి అన్నారు. మంగళవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత ఐలమ్మ అని కొనియాడారు. మండల ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య, మండల యూత్ అధ్యక్షుడు ఎండీ మైహమూద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, రాయపర్తి గ్రామ అధ్యక్షుడు మచ్చ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- గోనెపల్లిలో రైతుల నిరసన

నవతెలంగాణ -తాడ్వాయి



వర్షాలు, వరదలతో నష్టపోయిన పంట, పాడి రైతులకు తక్షణ సహాయం అందించింది, ప్రభుత్వం ఆదుకోవాలని మండలంలోని గోనెపల్లి రైతులు డిమాండ్ చేశారు. వరదలతో నష్టపోయిన రైతులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, నివేదికలు పంపాల్సిన అధికారులు రావడంలేదని గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నామని, పేద రైతులు నష్టపోయి అప్పుల ఊబిలో చిక్కుకోవడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా, అనారోగ్యంగా ఇబ్బందులు పడుతూన్నామని, అధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కూలిపోయి కొందరు, మరి కొందరు పాడి పశువుల సంపద కోల్పోయి, మరికొందరు పంట పొలాలు నీటమునిగి గ్రామంలో ఆందోళన చెందుతున్నామని అన్నారు. సమస్యల నుండి మమ్ములను కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, తహసీల్దార రవీందర్కు వినతిపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లబోయిన ముతేష్, పూణెం సుదర్శన్, చింత బాలయ్య, అర్రెం రాజు, ఈసం సుశీల పలువురు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల్లో ఎలాంటి మార్పు లేదు..

- ఇన్చార్జి ఎంపీడీఓ, ఎంపీఓల పని తీరుపై ఎమ్మెల్యే అసహనం
- సమీక్షకు హాజరు కాని ఏఈకి షోకాజ్ నోటీసులు
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి

నవతెలంగాణ - గీసుగొండ



మండల ప్రజాపరిషత్ మందిరంలో ఇన్చార్జి ఎంపీడీఓ కమలాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమీక్షలో చెప్పినవే చెపుతూ నా నోరు పోతుందే తప్పా మీలో ఎలాంటి మార్పు రాలేదని ఇన్చార్జి ఎంపీడీఓ, ఎంపీఓలపై అసహనాన్ని వ్యక్తం చేశారు. అధికారులతో పై అధికారులు సమన్వయంగా ఉంటూ ఎప్పటికప్పుడు పనులపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రజా ఉపయోగార్థం నిర్వహించే సమీక్షకు హాజరుకాకుండా నిర్లక్ష్యం వహించిన ఆర్డబ్లుఎస్ ఏఈకి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఇన్చార్జి ఎంపిడివో కమలాకర్ ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయా గ్రామ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. వారంలో విద్యుత్దీపాల ఏర్పాటు ప్రక్రియ పూర్తవ్వాలని అన్నారు. మిషన్ భగీరథ, వాడుకోవడానికి నీరు విడిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ ఒత్తిడిలు లేని సమయంలో బాధ్యతగా వ్యవహరించి గ్రామాలను అభివృద్ధి పరచడం మరిచి పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మండలస్థాయి అధికారులు కూడా నిర్లక్ష్యంగా ఉన్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి, గ్రంథాలయ కమిటీలను నియమించాలని అన్నారు. గ్రంథాలయ నిర్వహణకు గ్రామంలోని ఎన్నారైలు, ప్రభుత్వ ఉన్నత అధికారులను సమన్వయం చేసి నిధులను సమీకరించాలని ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఎంపీడీఓ,ఎంపీఓలకు ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. తన బలం బలగం అన్ని మీరే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో కమలాకర్, ఎంపీఓ ఆడేపు ప్రభాకర్, వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, పశు వైద్యాధికారులు మోహన్ రెడ్డి, గైని శ్రీనివాస్, పీఆర్ ఏఈ సుధాకర్, ఏపీవో చంద్రకాంత్, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు

నవతెలంగాణ - పర్వతగిరి



టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులైన మహేష్ కుమార్గౌడ్ ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజక వర్గం సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ హైదరాబాద్లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మహేష్ కుమార్గౌడ్ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మా నించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉధృతంగా గోదావరి...

- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- వరదలు పరిశీలించిన ఏఎస్పీ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ





గోదావరి వరద ఉధృతి ఒక్కసారిగా పెరిగి ప్రమాద హెచ్చరికలు మోగిస్తోంది. ఏటూరునాగారం మండలంలోని రామన్న గూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి వరద మంగళవారం సాయంత్రం నాటికి 15.800 మీటర్లు చేరుకోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ముంపు ప్రాంతాలైన రామన్నగూడెం, ఏటూరునాగారం గ్రామంలోని ఓడవాడ, 1, 2, 10 వార్డుల్లోని ఇళ్ల చుట్టూ వరద నీరు చుట్టుముట్టింది. ఎగువ ప్రాంతాల్లోని ఇంద్రావతి, ప్రాణ హిత ఉపనదులతోపాటు మహారాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వరద గోదావరి నదిలో కలవడంతో ఉప్పొంగి ప్రవహిస్తోంది. 14.83 మీటర్ల ఎత్తు రావడంతో మొదటి ప్రమాద హెచ్చరికను అదికారులు జారీ చేశారు. రెండో ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవహిస్తోంది. 15.80 మీటర్ల ప్రస్తుతం ఉండగా 15.83 మీటర్లకు వస్తే రెండు ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. మూడ ప్రమాద హెచ్చరిక 17.33మీటర్లకు చేరితే ముంపు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారు. పునరావాస కేంద్రాలకు తరలించి ప్రజలను రక్షించే పని చేపడుతారు. అయితే ఇప్పటికే ఏటూరునాగారం నుంచి రామన్నగూడెం వరకు ఉన్న గోదావరి కరకట్ట గేట్లను పూర్తిగా మూసివేశారు. గోదావరి వరద ఓడవాడ, సంఘంపాయ మీదుగా జంపన్నవాగుకు పొటెత్తుతుంది. దీంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. 163 జాతీయ రహదారి వెంట ఉన్న పొలాలపై కూడా వరద నీరు కమ్ముకొస్తోంది.

రహదారి మూసివేత

మండలంలోని రామన్నగూడెం నుంచి రాంనగర్ వెళ్లే దారిలో గోదావరి కమ్ముకొచ్చింది. రోడ్డుపైకి భారీగా వరద చేరడంతో ఆ దారిని ట్రాక్టర్ అడ్డుపెట్టి మూసివేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. గోదావరి వరద వచ్చినప్పుడల్లా ఈ రహదారి మూసివేయడంతో లంబాడీతండా, రాంనగర్ గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

పడవ ప్రయాణం

మండలంలోని కొండాయి, మల్యాల, గోవిందరాజులకాలనీ, ఐలాపురం, ఎలిశెట్టిపల్లి, కొత్తూరు గ్రామాలకు పడవ ప్రయాణం కొసాగుతోంది. కొండాయి జంపన్నవాగు వద్ద కాలిరేవు నుంచి వాగుదాటి వారి అవసరాలను తీర్చుకుంటున్నారు. అయితే కొండాయి బ్రిడ్జి వద్ద లోతు గ్రామ పంచాయతీ సిబ్బందిని అక్కడ పహారా పెట్టి ఎవరు కూడా నీటిలో దిగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి సతీష్ తెలిపారు. జంపన్నవాగు ఉధతి ఉండడంతో ఎలిశెట్టిపల్లి గ్రామాల ప్రజలు సైతం రేషన్ బియ్యం కోసం చెల్పాకకు వచ్చి బియ్యం తీసుకొని పడవలో దాటుతున్నారు. ఇంకా వరద ఉధృతి తగ్గలేదు.

ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలి : ఏఎస్పీ

ఏటూరు నాగారం ఏ ఎస్పి శివంఉపాధ్యాయ రామన్నగూడెం పుష్కర ఘాటును పరిశీలించారు. గోదావరి పెరుగుతున్న తీరును గమనించి సంబంధిత జలవనరులశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు వరద

ఉధృతి పరిశీలిస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు.



మేడారం జాతర శాశ్వత అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ - ములుగు



మేడారం జాతర శాశ్వత అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీతతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ మేడారం జాతర అభివృద్ధి పనుల ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేయాలని ఆదేశించారు. క్యూ లైన్ లలో త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, సందర్శకులకు నీడ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా, పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ సెలవులలో జాతరకు వచ్చే ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అధికారులు ప్రణాళిక బద్ధంగా సమయపాలన పాటిస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మేడారం పూజారులు జిల్లా కలెక్టర్ ను, అదనపు కలెక్టర్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి రాజేందర్, తాడ్వాయి మండల తహసీల్దార్ రవీందర్, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల ప్రారంభానికి సర్వం సిద్ధం : జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట వైద్య కళాశాలలో ఈ యేడాది తరగతుల ప్రారంభానికి కావాల్సిన అన్ని సిద్ధం చేయడానికి చర్యలు చేపట్టామని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం పట్టణంలోని పాకాల రోడ్డులో నూతనంగా నిర్మాణం చేసిన జనరల్ ఆసుపత్రిలో ఏ బ్లాక్, సీ బ్లాక్ భవనం గదులలో అమర్చిన ఫర్నిచర్ పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ యేడాది నుంచే కళాశాల నిర్వహణ, ఆసుపత్రిలో సేవలం దించడానికి అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది ఇతర మౌళిక వసతులను ఏర్పాట్లు చేశామన్నారు. తరగతుల నిర్వహణ, ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందించడానికి తగు చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్కు సూచించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో కౌసల్యదేవి, జెడ్పీ సీఈవో రామిరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమాధికారి పుష్పలత, టీజీఎం ఐడీసీఈఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

పీవీస్మృతి వనం పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మృతి వనం కోసం జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మండలంలోని వంగర ప్రభుత్వ ఆసుపత్రి, భీమదేవరపల్లి కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీవీ స్వగ్రామం వంగర ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు అందించే సేవలను సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. అధికారుల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓపీ పేషెంట్ల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని రికార్డులను పరిశీలించారు. రూ.11 కోట్లతో నిర్మాణం జరుగుతున్న పీవీ స్మృతి వనం పనులను పరిశీలించారు. పనులు సక్రమంగా జరిగేలా చూడాలని పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థినీలకు కల్పిస్తున్న వసతులు బోధన విషయాలను తెలుసుకున్నారు. వసతి గృహంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎప్పటికప్పుడు సరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ వెంకటేష్, డీఈఓ వాసంతి, డీఎంహెచ్ఓ డాక్టర్ లలితా దేవి, తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, నాయకులు కొలుగూరి రాజు, గజ్జెల రమేష్, సురేష్, కండే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కళలను ఆదరించి కళాకారులను ప్రోత్సహించండి

- రాష్ట్రపతి అవార్డు గ్రహీత వేదాంతం రాదేశ్యామ్



నవతెలంగాణ-ఆత్మకూరు

మయూరి నాట్య కళాక్షేత్రం 17వ వార్షికోత్సవ వేడుకలు కిట్స్ కాలేజీ ఆడిటోరియంలో సోమవారం రాత్రి ఘనంగా వార్షికోత్సవ ఉత్సవాలు జరుపుకున్నారు. కూచిపూడి ప్రఖ్యాత నాట్యా చార్యులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత వేదాంతం రాదేశ్యాం తొలుత కలలను ఆదరించండి కళాకారులను ప్రోత్సహించండి అని అన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవ వేడుకలకు వచ్చినటువంటి పరకాల ఎమ్మెల్యే రేవూరు ప్రకాష్ రెడ్డి తోలుత జ్యోతి ప్రజ్వలన చేసి 'నా తల్లి నా దైవం' అనే శీర్షికతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెంచికల పేట గ్రామానికి చెందిన కుండె అరుణ రాజ్ కుమార్ దంపతులు మయూరి నాట్య కళాక్షేత్రం సంస్థ ద్వారా విద్యార్థులకు కూచిపూడి, భరత నాట్యం నేర్పుతున్నారని, వీరు నాస్వగ్రామానికి చెందినవారు కావడం నాకెంతో గర్వకారణంగా ఉందని, ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు నాకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కళాక్షేత్రం నిర్వాహకులు కుండె రాజ్‌కుమార్ తల్లి కుండె కొమురమ్మను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ విద్యాశాఖ అధికారి బూర విద్యాసాగర్ గౌడ్, దేవాదాయ సహాయ సంచాలకురాలు రామల సునీత, చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ రెడ్డి, సంగీత కళాకారుల సంఘం అధ్యక్షులు శీతల రాఘవేందర్, కిట్స్ కాలేజీ సూపర్డెంట్ పొట్టపల్లి ప్రసాదరావు, మేకల రమేష్, ఆలేటి శ్యాంసుందర్, పెండెం వేణు మాధవరావు, తిరుణగిరి నరేందర్, పెరుమాండ్ల వెంకట్, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12 నుండి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-వేలేరు

ఈ నెల 12,13 తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు జెడ్పిహెచెస్ వేలేరులో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో ఎ.వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిహెచెస్ వేలేరు కాంప్లెక్ హెచ్ఎం జి.రాజన్న, ఎస్‌జీఎఫ్ మండలసెక్రటరీ పీడీ ఎ.రాజేశ్వరి వివరాలు వెల్లడిస్తూ అండర్-14,17 బాలికలకు 12న ఖోఖో,కబడ్డీ,వాలీబాల్ పోటీలు, 13న బాలురకు ఖో-ఖో కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరుగుతాయన్నారు.

ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని నీరుకుళ్ళ (చలివాగు) వద్ద 163వ జాతీయ రహదారిపై స్థానిక సీఐ ఆర్.సంతోష్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో పోలీసులను చూసి బొలెరో వాహదారులు పారిపోతుండగా అనుమానంతో పోలీసులు వెంబడించి వాహనాన్ని తనిఖీ చేయగా వాహనంలో తరలిస్తున్న 55 బస్తాలు, 27 క్వింటాళ్ల 50 కేజీలు ప్రజా పంపిణీ బియ్యాన్ని పోలీస్ లు పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ.36 వేలు ఉంటుందని, వాటిని సీజ్ చేసి ఆలోత్ రాజేష్, ఆలం రవీందర్ లను అరెస్ట్ చేసి నట్లు స్థానిక ఇన్స్పెక్టర్ ఆర్ సంతోష్ కుమార్ తెలిపారు. వాహన తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వర గజానన మండలి ఆధ్వర్యంలో సహస్ర దీపోత్సవం

నవతెలంగాణ-నయీంనగర్



గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 56 డివిజన్లో గల వెంకటేశ్వర కాలనీ రోడ్-5 కాలనీలో మొదటిసారిగా గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుతున్నారు .ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం కాలనీవాసులు గణపతి మండపాన్ని వేయిదీపాలతో అలంకరించారు. ఈ దీపాలలో గణపతి దేదీప్యమానంగా విరాజిల్లుతూ కనువిందు చేశాడు. ఈ దీపాలలో గణపతిని చూసి కాలనీవాసులు మంత్రముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమాన్ని కాలనీవాసులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

75 ఏళ్ల వ్యక్తికి యాంజియోప్లాస్టీ చికిత్స



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పెరిఫెరల్ వాస్కులర్ డిసీ జ్ కారణంగా తీవ్రమైన కుడి కా లు నొప్పి ఇతర సమస్యలతో బాధపడుతూ యశోద హాస్పి టల్స్‌లో జాయిన్ అయిన 75 ఏ ళ్ల టి.నర్సింహమూర్తికి యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో విజయవంతంగా యాంజియోప్లాస్టీ చికిత్స చేసినందుకు గర్వంగా ఉందని సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ డాక్టర్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం హనుమకొండ నక్కలగుట్ట యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ నర్సింహమూర్తి తీవ్రమైన కుడి కాలు నొప్పి ఇతర సమస్యలతో బాధపడుతూ యశోద హాస్పిటల్స్ నందు జాయిన్ అయిన మూర్తికి మూల్యాంకనం, వ్యాధి నిర్ధారణ చేసిన తర్వాత కన్సల్టెంట్ వాస్కులర్, ఎండోవాస్కులర్సర్జన్, డయాబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ నేతత్వంలోని మా వాస్కులర్ బందం రైట్ లెగ్‌డిజిటల్ యాంజియోప్లాస్టీని విజయ వంతంగా నిర్వహించామన్నారు.

2024 మార్చి 22న అంజియోప్లాస్టీని నిర్వహించి, ఈఅడ్డంకిని తొలగించడంతో, రక్తప్రసరణ సాఫీగా పునరుద్ధరించబడిందని తెలిపారు. అదేవిధంగా యశోదహాస్పిటల్స్‌లో మా రోగులకు అధునాతన వాస్కులర్ చికిత్సలను అందించడానికి కట్టుబడి ఉన్నామని అన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : జెడ్పీ సీఈవో

నవతెలంగాణ-ధర్మసాగర్



ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగి ఉండాలనీ జెడ్పీ సీఈవో విద్యాలత అన్నారు. మంగళవారం పీహెచ్‌సీని, మోడల్ కాలనీలో మెడికల్ ఆఫీసర్ గోపినాథ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సీఈవో మందులు పరిశీలించి, అక్కడి ప్రజలకు పరిసరాల శుభ్రత గురించి తగు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జ్వరం వచ్చిన వెంటనే ప్రజలు స్థానిక పీహెచ్‌సీలో చికిత్స తీసుకోవాలన్నారు. అనంతరం సాయిపేట గ్రామ పంచాయతీలో జిల్లా పరిషత్ , ప్రాథమిక , అంగన్వాడీ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మరింత మెరుగైన భోజనం అందించాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో డిఆర్డిఓ కె.నాగపద్మజ,ఎంపిడిఓ కె.అనిల్ కుమార్, ఎంపిఓ సయ్యద్‌అఫ్జల్, ఏపిఓ సంపత్, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలు చేయడమే ఐలమ్మకు ఘననివాళి





- సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ













నవతెలంగాణ-నయీంనగర్

ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు చేయడమే వీరనారి, కమ్యూనిస్టు యోధురాలు ఐలమ్మకు ఘన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తికోసం,తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరవనీత, కమ్యూనిస్ట్ యోధురాలుచిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు కళ్లెపు వెంకటయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డిలు మాట్లాడుతూ కమ్యూనిస్టు యోధురాలు, వీరనారి, ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టుపార్టీ అండతో చిట్యాల ఐలమ్మ తన భూమిని కాపాడుకోవడం కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పిలుపుమేరకు ఎర్రజెండా చేతబట్టి పాలకుర్తి, చుట్టుపక్కల ప్రజలను చైతన్యపరిచి నైజంఅరాచకాలను, తిప్పుకొట్టడానికి ధైర్యంతో ముందుకెళ్లిన వీరనారి చిట్యాల ఐలమ్మ తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, సామాజిక వర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలను ఐక్యంచేసిపోరాటం చేయడమే, వీరనారి ఐలమ్మకు మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఇలా జరిగిన వీర తెలలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తూ హిందూ, ముస్లీం పోరాటంగా చిత్రీకరించడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలను అమలు చేయాలని, సంక్షేమ పథకాల ద్వారా వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, జిల్లా నాయకులు టి.ఉప్పలయ్య, మంద సంపత్, డి.భానునాయక్, నోముల కిషోర్, కే.కుమారస్వామి, ఎం.రమాదేవి, నరేష్, మానస, శ్రీమాత, స్వప్న పద్మ, పావని, ఊశయ్య, నగేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్‌పై ఐలమ్మ విగ్రహ ఏర్పాటు : జీఎస్ఆర్

శాయంపేట : తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచనలో ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆమె 39వ వర్ధంతి వేడుకలు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శాయంపేటలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మె ల్యే జిఎస్ఆర్ కు ఇటీవల కురిసిన వర్షాలకు తన ఇంటి గోడలు కూలిపోయాయని నడిగట్టు సాంబయ్య ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందజేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బాధితుడికి భరోసా ఇచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, అకాల వర్షాల నుండి ఆదుకునేందుకు ఒక్కొక్క జిల్లా కలెక్టర్ లకు మూడు కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, నాయకులు కందగట్ల రవి, పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చల్లా చక్రపాణి, చిందం రవి, మారపల్లి రవీందర్, కట్టయ్య, చింతల రవిపాల్, జాలిగపు అశోక్, ఫైండ్ల రమేష్, కొత్తపల్లి రవి, నడిగోట్టు మొగిలి, సాంబయ్య, అరవింద్, అశ్విత్, మచ్చర్ల సాంబయ్యలు పాల్గొన్నారు.

ముల్కనూర్ లో చాకలి ఐలమ్మ వర్ధంతి

భీమదేవరపల్లి : మండలంలోని ముల్కనూర్ తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి వేడుకలు మంగళవారం జరిగాయి పలువురు నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు చేరాల తిరుపతి గౌరవ అధ్యక్షులు గుడికందుల శంకరయ్య ఉపాధ్యక్షులు గుడికందుల రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు నాయకులు గుడికందుల తిరుపతి డబ్బా శంకర్ డాక్టర్ ఎదలాపురం తిరుపతి మాజీ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్ బిఆర్ఎస్ నాయకులు శనిగరపు సదానందం రచ్చ సంపత్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయాలు సాధించాలి

హనుమకొండ చౌరస్తా : కాకతీయ విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీ నందు ఏబిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు దూడపాక నరేందర్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ పోరాడాలని మంద నరేష్ అన్నారు ఈ కార్యక్రమంలో రమేష్, సురేఖ రామ్, తిలక్,రాజు, సురేష్, సతీష్,చైతన్య, చరణ్,తదితరులు యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూ లయోలా హై స్కూల్లో....

తెలంగాణ సాయుధ పోరాట వీరురాలు , వీరనారీమని, తెలంగాణ పౌరుషానికి ప్రతీక అయిన చిట్యాల ఐలమ్మ 39 వ వర్ధంతి హనుమకొండ, కుమార్ పల్లిలోని న్యూలయోలాహైస్కూల్లో నిర్వహించడం జరిగింది. స్కూల్ ఉపాధ్యాయురాలు మాధవి, అమ్రిన్, నాజియా, ఫర్హాట్, విద్యార్థినులు, కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతికుమార్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌లు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పోరాట అస్తిత్వం చాకలి ఐలమ్మ : బండా ప్రకాష్

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంచాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మను కేసీఆర్ హయాంలో నాటి తెలంగాణ ప్రభుత్వం మహనీయులను గుర్తించింది, జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

ఆత్మకూరు : భూమికోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ తల్లి ముద్దుబిడ్డ వీరనారి చాకలి ఐలమ్మ అని గ్రామ రజక సం ఘం అధ్యక్షులు పరికరాల సంపత్ అన్నారు. సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సూ ఐలమ్మ విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి మహిళకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, పరికిరాల వాసు, ఉప్పుల రవి, పరికిరాల చంద్రమోహన్, పొదిల సుదర్శన్, రాస మల్ల వైకుంఠం, పరికిరాల రాము, రాసమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం ...

ఎన్జీవోస్ కాలనీ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఫాతిమా నగర్ సెంటర్‌లో తిక్క సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ సమాజంలో దోపిడి వ్యవస్థను అంతమొందించి శ్రామిక ప్రజల హక్కుల కోసం, ఆర్థిక, సామాజిక అంతరాలు లేని సమసమాజ స్థాపన కోసం చివరివరకు పోరాడిన ఐలమ్మని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు కొట్టే రజిత, సునీత యాదవ్, రాజమణి, రేఖ, తిక్కసాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ నందు ఐనవోలు మండల పరిధిలోని పలు గ్రామాల్లోని కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ 91 మంది లబ్ధిదారులకు సుమారు రూ.91,10,556 లు విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ఐనవోలు మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 70మంది లబ్ధిదారులకు రూ.18.95 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం. రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్‌కి కాల్ చేసి మీసమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. రుణమాఫీ కాని రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రతిపక్షాలు చెప్పే చెప్పుడు మాటలు పట్టించుకో వద్దని మీకు ఏ సమస్య ఉన్న నా దష్టికి తీసుకుని వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తాను హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంథినిలో మోరి ఉప్పొంగగా రోడ్డు మార్గానికి ఇబ్బంది ఉండగా సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై పస్తాం శ్రీనివాస్ తన వంతు కర్తవ్యంగా తన సొంత నిధులతో క్లీన్ చేయించి నందుకు, దారి పునరుద్ధం ఇచ్చినందుకు నేడు ఎమ్మెల్యే ఎస్ఐ ని సత్కరించి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు పలు గ్రామాల అధ్యక్షులు, ఐనవోలు మండల పరిధిలోని జిల్లా, మండల, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : పేదలను ఆర్థికంగా అభివద్ధి చేయడమే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట ఫంక్షన్ హాల్ నందు హసన్ పర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామంచ దయాకర్, కార్పొరేటర్ రజిత, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్, నేదునూరి సునీల్, ఎర్ర ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-దామెర



మండలంలోని పులుకుర్తిలో దళితకాలనీలో పరిశుధ్య పనులు చేపట్టినట్లు గ్రామ కార్యదర్శి ఆర్షం శీను తెలిపారు. కాలనీలో ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరి గిందని రోడ్లపై నిల్వఉన్న నీటిని కాలువల ద్వారా నీటిని డ్రైనేజీలోకి కలపడం జరిగిందని అన్నారు. గ్రామ ప్రజలు తమ తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిలువ నీరు లేకుండా చూసుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డు మెంబర్ జిల్లెల్ల కష్ణవేణి మురళి, కారోబార్ గోవిందు ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

13న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఈ నెల 13న ములుగు రోడ్, ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్, జిల్లా ఉపాధి కల్పన కార్యలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధికల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. వే టూ న్యూస్, భారత్ ఫైనాన్స్ రంగా రెడ్డి,ఆదర్శ మారుతి సుజికి హనుమకొండ ఈ మూడు కంపెనీ లో60 ఉద్యోగాలు కలవు.జాబ్ లోకేషన్ వరంగల్ ,ఇతర జిల్లాల్లో పనిచేయాల్సి ఉంది. సాలరీ రూ. 15వేల నుండి20 వేలు పొందవచ్చున్నారు. విద్యార్హతలు ఎస్ ఎస్ సి ఆపైన ఉండాలి. అర్హత ఆసక్తి గల యువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో జిల్లా ఉపాధి కల్పన కార్యలయం, ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్ లో 13న ఉదయం 11గంటలకు జరుగు జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 7893394393 సంప్రదించాలని కోరారు.

ఆటోలకు నంబర్ల కేటాయింపు : ఎస్సై

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలంలో నడిచే ఆటోలకు ఎస్సై ఎ.సురేష్ అధ్వర్యంలో పోలీస్ సిబ్బంది నంబర్‌లు కేటాయించారు. ఆటో యూనియన్ తో సమావేశం ఏర్పరచి రోడ్ సేఫ్టీ మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూ నియన్ ప్రెసిడెంట్ సంపత్, ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి నాగుర్ల పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలం లోని చింతలపల్లి గ్రామానికి చెందిన పత్రిక మండల రిపోర్టర్, ఆరె సంఘం నాయకులు హింగే అశోక్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతురుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జెండా రాజేష్, మోర్తాల చందర్ రావు, సంపత్ రావు,జిల్లా నాయకులు హింగే శివాజీ, సుధాకర్, సంతాజీ, బాపురావు, రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్,నాయకులు సాంబాజీ రావు, రాజేశ్వర్‌రావు, చిరంజీవి, రాజు, రామరావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
బుధవారం సెప్టెంబర్ 11, 2024

ఆయుష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామంలో మంగళవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మహాదేవపూర్ ఆయుష్ మండల వైద్యాధికారి గౌహార్ ఆధ్వర్యంలో 70మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మధుమేహం, రక్తపోటు, మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎం చంద్ర, ఎంఎన్ఓ శ్రీనివాస్, పార్మసిస్ట్ సునిత, మాజీ ఉపసర్పంచ్ కొండూరి మమత, తుకారం పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎఎస్ మాదిరి పరీక్ష



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఎన్ఎఎస్(నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024) మాదిరి పరీక్ష మంగళవారం మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని అన్ని పాఠశాలల్లో 3వ,6వ,9వ తరగతులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాదిరి పరీక్ష నిర్వహించారు. జెడ్పిహెచ్ ఎస్ పిడిసిల్ల, మొట్లపల్లి, ప్రాథమికోన్నత పాఠశాల ముల్కలపల్లిలో జరిగిన పరీక్ష కేంద్రాలను మండల నోడల్ అధికారి లింగాల కుమారస్వామి సందర్శించి విద్యార్థులకు తగు సూచనలు చేశారు.

టీపీసీసీని కలిసిన పీఏసీఎస్ మాజీ చైర్మెన్



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఇటీవలే నూతనంగా ఎన్నికైన టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మగాని మహేష్‌కుమార్‌గౌడ్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో రంగాపురం గ్రామానికి చెందిన పిఏసీఎస్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలునేని లింగారవు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ అభివృద్ధి కోసం అంకిత భావంతో అహర్నిశలు కృషి చేసిన ఆయన సేవలను అధిష్టానం గుర్తించి టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు.

వైద్య శిబిరంను డీఎంహెచ్ఓ సందర్శన



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రం లోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హైస్కూల్ లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మధుసూదన్ మంగళవారం సందర్శించారు. విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్స్ తదితరవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. హాస్టల్‌లో తాగు నీరు, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థినిల వ్యక్తి గత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ చిరంజీవి, డీడీఎం మధు, డాక్టర్ హరిణి, హెల్త్ అసిస్టెంట్ రాజ రమణయ్య, ఏఎన్ఎం హేమలత, వెంకటమ్మ, వార్డెన్ సరిత, తదితరులు ఉన్నారు.

కాటారం వర్తక సంఘం సభ్యుల ఉదారత



నవతెలంగాణ-మహదేవపూర్

ఖమ్మం వరద బాధితులకు కాటారం మండలంలోని వర్తక సంఘం సభ్యులు అందరూ కలసి ఒక రూ.లక్ష విలువ జెసే దుస్తులు ఉచితంగా అందించి ఉదారత చాటుకున్నారని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మంగళవారం తెలిపారు. కాటారం వర్తక సంఘం సహాయ సహకారాలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కూడా చేయాలని కోరారు. ఆయనవెంట బట్టల వర్తక సంఘం అధ్యక్షులు బొల్లం రాజబాబు ఉపాధ్యక్షులు పులి అశోక్, ప్రధాన కార్యదర్శి దోమల సురేష్, సంయుక్త కార్యదర్శి జిల్లెల్ల శ్రీశైలం, కోశాధికారి బచ్చు ప్రకాష్, కార్యవర్గ సభ్యులు గుల్లపల్లి శ్రీరామ్ మూర్తి, గంట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తల పరిశీలన

నవతెలంగాణ-రేగొండ

రేగొండలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ దిలీప్ కుమార్, డాక్టర్ నాగభూషణం, డాక్టర్ మధు, జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయ భాస్కర్, జిల్లా ఉద్యానశాఖ అధికారి సంజీవరావు స్థానిక మండల వ్యవసాయ అధికారితో కలిసి రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలలో పర్యటించి తడిసిన పంటలను పరిశీలించారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించి అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులు పిచికారి చేయాలని తెలిపారు. వారివెంట వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్, ఉద్యానశాఖ అధికారి సునిల్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, గోవర్ధన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీకి భారీగా వరద...



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డలక్ష్మీ బ్యారుజీకి బారీగా వరద వస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత, గోదావరి 8.670మీటర్లకు చేరుకుంది. దీంతో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తున్నది. మంగళవారం 4లక్షల6వేల510 క్యూసెక్కుల వరద రాగా మేడిగడ్డ బ్యారేజీ మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం, సరస్వతీ బ్యారేజీకి 8వేల120 క్యూసెక్కుల నీరు రాగా 66 గేట్లు ఎత్తి దిగువకు వదులుతున్నారు. భారీ నీటి పారుదలశాఖ అధికారులు ప్రవాహ తీవ్రతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా ప్రవాహ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తి అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగాగా ఎమ్మెల్యే పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భూపాలపల్లి ఐడీఓసీ సమావేశపు హాల్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శనీయురాలని కొనియాడారు. ఐలమ్మ నాడు చేసిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని అన్నారు. ఆ తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని గుర్తు చేశారు. ఒకవైపు సాయిధ పోరాటం చేస్తూనే, మరోవైపు ఉద్యమకారులకు అన్నం పెట్టిన మహనీయురాలు అని అన్నారు. జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహాన్ని జయంతి వేడుకల వరకు పూర్తి చేసి ఆవిష్కరణ చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరవనిత (చిట్యాల)చాకలి ఐలమ్మ అన్నారు. తొలితరం భూ పోరాట ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి ప్రధా త అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన చాకలి ఐల మ్మ(చిట్యాల ఐలమ్మ) దొరల పెత్తనాన్ని ఎదిరించి, రజాకార్లను తరిమికొట్టిన వీరవనితగా పేరు తెచ్చుకున్నారని తెలి పారు. నేటితరం చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీ సుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఇతర శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

మహాదేవపూర్ : మండల కేంద్రంలో సామాజిక ఆస్పత్రి ముందు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను మంగళవారం మహాదేవపూర్ రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ సుపరిం



టెండెంట్ గంట చంద్రశేఖర్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రజక సంఘం నాయకులు చెన్నూరి వెంకటయ్య ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. సంఘ నాయకుడు చెన్నూరి వెంకటయ్య మాట్లాడుతూ... జనగామ జిల్లాను రద్దుచేసి చాకలి ఐలమ్మ జిల్లాగా పేరు మార్చాలని, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టింపజేసి ఆమె చరిత్రను అందరికి తెలిసేలా ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టాలని, వర్ధంతి జయంతి వేడుకలను నిర్వహించాలని కోరారు. రజక సంఘం మహాదేవపూర్ అధ్యక్షుడు చెన్నూరి రాజు, ఉపాధ్యక్షులు, సంఘం నాయకులు చెన్నూరి శివకుమార్, కనుకుల మధునయ్య, చెన్నూరి లక్ష్మయ్య, బోనగిరి చంద్రయ్య, రాములు, సంతోష్, చంద్రశేకర్, హరీష్ కుమార్, రాజు, నరేష్, దేవేందర్, సాయి కృష్ణ, మహేష్, పవన్, రవికుమార్, సాయి కిశోర్ దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన అంచనాలు తయారు చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-భూపాలపల్లి

ఎస్సీ, బీసీ, గిరిజన, మైనార్టీ, కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు యుద్ధ ప్రాతి పదికన ప్రతిపాదనలు అందచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. మంగళ వారం స్థానిక ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాల్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎస్సీ, బీసీ, గిరిజన, మైనార్టీ, కేజీబీవీ, పంచాయతీరాజ్, టీజీడబ్ల్యూఐడిసి, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ప్రదానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ తక్కువగా ఉండటం వల్ల పిల్లలు ఇబ్బం దులు పడుతున్నారని, ఎత్తు పెంచేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కోతుల బెడద ఎక్కువగా ఉన్నదని నివారణకు మెష్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని వసతి గృహాల్లో సోలార్ ప్లాంట్, ఆర్ఓ మంచినీటి ప్లాంట్ ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సిబ్బంది అవసరం ఉందని, ఖాళీలు భర్తీకి చర్యలు లిఖితపూర్వకంగా నివేదిక ఇవ్వాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి అదనపు మరుగుదొడ్లు, తరగతి గదులు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాధాన్యత పనులు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంజినీర్లు నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మైదానం పరిశుభ్రం చేపించాలని, సున్నం వేయించాలని సూచించారు. పనులు జాప్యం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. విద్యుత్ సమస్య శాశ్వత పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారుల ద్వారా ప్రత్యేక ఉప కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని తెలిపారు.

ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇస్తున్నదని విద్యుత్ సమస్య లేకుం డా చ ర్యలు చేపట్టాలని అన్నారు. ధోభి ఘాట్ లేక విద్యా ర్థులు ఇబ్బంది పడుతున్నారని సమస్య పరి ష్కారా నికి అంచనాలు తయారు చేయాలని అన్నా రు. ని ధులు ఇస్తాం ...ఇంజినీరింగ్ అధికారులు పనులు చేపించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. పనుల్లో జాప్యం జరిగితే చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. పనుల్లో సమస్య రాకుండా పటిష్ట చర్యలు చే పట్టాలని అన్నారు. వసతి గృహ విద్యార్థుల సమ స్యలు పరిశీలనకు రాత్రి బస చేయనున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయ లక్ష్మి, డీఈఓ రాజేందర్, ఎస్సీ, బీసీ సంక్షేమ అధికా రులు సునీత, శైలజ, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, టీజీఈడబ్ల్యూఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి త దితరులు పాల్గొన్నారు.



తెగుళ్ల నివారణకు సూచనలు పాటించాలి

- ఏరువాక కేంద్ర ప్రాంతీయ పరిశోధన సంస్థ(వరంగల్)

నవతెలంగాణ-భూపాలపల్లి

ఇటీవలి వర్షాల కారణంగా తెగుళ్ల వచ్చే ప్రమాదం ఉందని నివారణకు రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని ఏరువాక కేంద్ర సంస్థ(వరంగల్) శాస్త్రవేత్తలు అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న చిట్యాల, రేగొండ భూపాల పల్లి, గణపురం మండలాల్లోని వరి, పత్తి, మిరప పంటలను మంగళ వారం జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ వ్యవసాయ అధికారులతో కలిసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పత్తి పంట పూత, కాత దశలో ఉన్నదని అన్నారు. పత్తి చేలల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు తెగుళ్ళ నివారణకు మందులు పిచికారి చేయాలని సూచించారు. జిల్లాలో 90 వేల ఎకరాలలో వరి పంట వేశారని అన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత మందులు పిచికారి చేయాలని అన్నారు. వారివెంట వరంగల్ ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బి దిలీప్ కుమార్, డాక్టర్ యు నాగభూషణం, డాక్టర్ ఎం మధు, జిల్లా ఉద్యానవన అధికారి డి సంజీవరావు, వ్యవసాయ అధికారులు వాసుదేవరెడ్డి, శ్రీనివాసరెడ్డి ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

రాజి మార్గమే రాజమార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాజీమార్గమే రాజమార్గమని లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకో వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె నారాయణబాబు అన్నారు. న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహి స్తున్న సందర్భంగా మంగళవారం పోలిస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలలో ద్వేష భావా లను తగ్గించి కేసుల్లో రాజీ మార్గం అనుసరించే విధంగా ప్రజలను బలోపేతం చేయాలని అన్నారు. విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని చిన్న చిన్న సమస్యలను పంతాలకు పోయి కేసుల్లో పొలిస్ స్టేషన్లు, కోర్టులకు చేరితే నష్టమే తప్ప లాభం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, పోలిస్ అధికారులు, ఎక్సైజ్ సూపరింటెండెంట్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, కోర్టు కానిస్టేబుల్స్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణకు ప్రజలంతా ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రాజయ్య



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

తెలంగాణ సిరుల మాగాణి సింగరేణి ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నదని, సింగరేణి పరిరక్షణకు ప్రజలంతా ఉద్యమించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ శ్రామిక భవన్‌లో సింగరేణి పరిరక్షణకు ప్రజల సంతకాలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం పార్టీ భూపాలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బొగ్గు బ్లాక్‌ల సాధన లక్ష్యంగా ప్రజల సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణికి బొగ్గు బ్లాకులు దక్కకపోతే రాబోయే 6 సంవత్సరాల కాలంలో అనేక గనులు మూతపడడమే కాకుండా సింగరేణి భవిష్యత్ అంధకారంగా మారబోతుందని అన్నారు. రానున్న రెండేండ్లలో 18వేల మంది కార్మికులు మిగులు కార్మికులుగా ఇండ్లకు పరిమితమయ్యే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి పై ఆధారపడిన ఇంకా అనేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జులైలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర చేసినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో కదలిక రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో బొగ్గు నిక్షేపాలు సింగరేణి సర్వే చేసి వెలికితీసినవే, వేలం పేరుతో సింగరేణికి దక్కకుండా కార్పోరేట్‌లకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నారని అన్నారు. సింగరేణి శోధించిన బొగ్గు బ్లాకులు సింగరేణికే దక్కాలని లేదంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సింగరేణి సంస్థకు ముప్పు వస్తే రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి కల్పన ప్రమాదంలో పడు తుందని అన్నారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగి, అపార అనుభవం కలిగిన సింగరేణి సంస్థను మన మందరం కలిసికట్టుగా కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టి సింగరేణి బొగ్గు బ్లాకులను సాధించుకోవాలన్నారు. సింగరేణి సంస్థను పరిరక్షించుకోవడం తెలంగాణ ప్రజలందరి బాధ్యత అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో సింగరేణి విస్తరించిన భూపాలపల్లి జిల్లాలో ప్రజలు ఉద్యమంలో ముందు భాగాన ఉండాలని అన్నారు. ఈ ఉద్యమంలో ప్రజలు, ప్రజాసంఘాలు, ఉద్యోగులు, కార్మికులు అందరూ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నేటి నుంచి మండల కేంద్రంలో అన్ని గ్రామాల్లో జరిగే సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా సంతకాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఎండి చిన్న రజాక్, గడప శేఖర్, బక్కమ్మ, గీత, సుస్మిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



వైద్యారోగ్య సిబ్బందికి శిక్షణ


- డీఎంహెచ్ఓ డాక్టర్ చల్ల మధుసూదన్ హాజరు

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి పరిధి ఆస్పిరేషన్ బ్లాక్ పలిమెల మండలంలోని మూడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో వైద్య ఆరోగ్య సిబ్బందికి, పంకెన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ చల్ల మధుసూదన్ హాజరై మాట్లాడారు. వెనుకబడిన పలిమెల మండల ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అన్ని రకాల సేవలు అందించాలని అన్నారు. నాలుగు వా రాల లోపు గర్భిణుల నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పరిలో ప్రసవాలు పెంచాలన్నారు. చిన్న పిల్లల రోగ నిరోధక టీకాలు, మధుమేహం, రక్తపోటు, క్షయ వ్యాధి, మలేరియా, డెంగ్యూ సీజనల్ జ్వరాలు అన్నింటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అంబటిపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఉద్యోగుల పనితీరును పర్యవేక్షించారు. సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ మౌనిక(డీడీఓ), డాక్టర్ జగదీష్ ఖన్నా, డాక్టర్ విజయకుమార్(ఎంఎల్‌హెచ్‌పీ), చిరంజీవి(డీపీఓ), మధుబాబు(డీడీఎం) సోనాజీ(హెచ్‌ఈఓ), సమ్ము(హెచ్‌వి), సత్యనారాయణ(హెచ్‌ఏ), మరియా (ఎస్‌ఎన్), ఏఎన్ఎంలు పద్మా దేవి,బ్యూలా, శ్రీలత, ఆదిలక్ష్మి, లావణ్య, ఆశాలు పద్మ, సరస్వతి, నాగలక్ష్మి, శ్రీలత, నిర్మల, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల మధ్యే మురుగు.. చెత్తాచెదరంతో డ్రైనేజీలు

- వ్యాధుల బారిన స్థానికులు





నవతెలంగాణ-మల్హర్‌రావు

అసలే వర్షాకాలం. అందులో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నది. ఈ నేపథ్యంలో మండలం లోని మల్లారం గ్రామపరిధి రావుల పల్లిలో డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండిపోయి ఇండ్ల మధ్యలో మురుగు నీరు నిలిచింది. దోమలకు,ఈగలకు అవాసాలుగా మారి తాము రోగాల బారిన పడుతున్నామని స్థా నికులు వాపోతున్నారు. మురుగు నీరు తొలగించా లని స్థానిక అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పల్లెలో ఉన్న డ్రైనేజీ నీరంతా ఇండ్ల మధ్యలో చేరి దుర్వాసన వేదజల్లుతోందని పలువురు చెబుతున్నారు. మురుగు నీరు నెలల తరబడి నిలిచి ఉండడంతో దోమలు వృద్ధి చెంది ఇండ్ల లోకి చేరుతున్నాయని వాపోతున్నారు. 20రోజుల ఓ చిన్నారికి సైతం డెంగ్యూ జ్వరం వచ్చిందని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇండ్ల మధ్యలో మురుగును అధికారులు తొలగించి, డ్రైనేజీల్లో చెత్తాచెదారం శుభ్రం చేయాలని, లేదంటే ప్రజలు జ్వరాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని పలువురు వాపోతున్నారు.

మురుగు నీటితో ఇబ్బందులు

రావులపల్లిలో డ్రైనేజీ నీరు వెళ్లేందుకు డ్రైనేజీ కాల్వలకు పారిశుధ్య చర్యలు చేపట్టాలి. వర్షాకాలంలో నీరు ఇళ్లలోకి చేరడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు స్పందించి రావుపల్లిలో డ్రైనేజీల్లో చెత్తాచెదారం తొలగించాలి.

-బోగే సదానందం, స్థానికుడు

అధికారులు స్పందించాలి

వర్షపు నీరు, మురుగునీరు ఒకేచోట నిలవడంతో దోమలు వ్యాపించి రోగాల బారిన పడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి ఇళ్ళమధ్యలో నిలిచిన మురుగు నీరు ప్రవహించేందుకు కాల్వ తవ్వాలి.

-మల్లయ్య స్థానికుడు

6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్



నవతెలంగాణ-భూపాలపల్లి

వరంగల్ జిల్లా, మామునూరు, కరీంనగర్ జిల్లా చొప్పదండి జవహర్ నవో దయ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశ పరీక్షకు 2024-25 మధ్యకాలంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవా ల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 18.01.2025 ఉదయం 11.30 గంటలకు జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష 2025 నిర్వహించ బడు తుందని తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు తేదీ 16.09.2024 వరకు అవ కాశం ఉన్నదని అన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు www.navodaya.gov.in ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి

- తెలంగాణ సాయుధ పోరాటం దేశానికే ఆదర్శం
- తెలంగాణ సాయుధ పోరాటానికి బీజేపీకి సంబంధం లేదు
- చరిత్రను బక్రీకరించేందుకే బీజేపీ కుట్ర
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకారెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో సంబంధం లేని బీజేపీ కుట్రలు చేస్తూ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకల సందర్భంగా మంగళవారం ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టేందుకే బిజెపి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తుందని ఆరోపించారు. కాశీం రాజ్వి ఆగడాలను ఎదిరించడంతోపాటు దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిందని బిజెపి వక్రీకరించడాన్ని ఖండించారు. బిజెపి కుట్రలను తిప్పి కొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కుల మతాల మధ్య చిచ్చుపెట్టే బిజెపిని కాలగర్భంలో కలపాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ ఆగడాలను నివారించేందుకే రాష్ట్రంలో వామపక్షాల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. దొరల అణిచివేతను ఎదుర్కొన్న ఝాన్సీరెడ్డి ప్రజల మద్దతుతో వామపక్షాల మద్దతును కూడగట్టుకుని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకుందని గుర్తు చేశారు. పోరాటాలకు, ఉద్యమాలకు జనగామ గడ్డ ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. దొడ్డి కొమరయ్య అమరత్వం, ఐలమ్మ తిరుగుబాటు ప్రజా ఉద్యమాలకు ఊపిరిగా నిలిచాయని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితమే అప్పటి నెహ్రూ ప్రభుత్వం భూ సంస్కరణల చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేశారని, భూసంస్కరణల చట్టంతో అభివృద్ధి, పంటల సాగు మెరుగుపడ్డాయని అన్నారు.సాయుధ పోరాటం మహోత్తర ఘట్టమని, సాయుధ పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేముల ఆనంద్, కట్ట నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న, జక్కిడి నరసింహారెడ్డి, ఎం జె వినోద్ కుమార్, ప్రభాకర్, శివ, విజయ, చంద్రమౌళి, పిడమర్తి అశోక్, కళాకారులు పాల్గొన్నారు.

వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి

- ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు పందిళ్ళ కళ్యాణి

నవతెలంగాణ-జనగామ



వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు అన్నిరంగాల్లో ఉద్యమించాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు పందిళ్ళ కళ్యాణి అన్నారు. ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చిర్ర సుగుణ అధ్యక్షతన మంగళవారం వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి జనగామ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పందిళ్ళ కళ్యాణి మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో ఐలమ్మ భవనం నిర్మించాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవాడిదే భూమి , వెట్టిచాకిరి నశించాలి అనే నినాదాలతో పోరాటాన్ని రగిలించిన వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, దాడులను అరికట్టాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు గజ్వేల్లి మానస, పావని, విజయ, యాదమ్మ, అండాలు, అనిత, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేశ అత్యున్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

నవతెలంగాణ-జఫర్‌గడ్



గొప్ప మహానుభావుడు, మహనీయుడు భారత దేశ అత్యున్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని రఘునాథ్‌పల్లి ప్రాథమిక పాఠశాల ఏర్పాటుచేసిన భారతమాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా ద్వారానే అభివృద్ధి సాధ్యమని విద్యలేకపోతే నేటి పోటీ ప్రపంచంలో బతకలేమన్నారు. అంతకు ముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించి విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.నేటి పోటీ ప్రపంచంలో స్కిల్స్ లేకపోతే ఎదగలేమన్నారు.ప్రభుత్వ పాఠశాలలపైన తల్లిదండ్రులకు నమ్మకం లేకుండా పోయిందని వారికీ నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. రఘునాథపల్లికి నేను మంత్రిగా ఉన్నప్పుడు బీటిరోడ్డు వేసానని, ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచాక వెంకటాపూర్ క్రాస్ నుండి రఘునాథపల్లి, కొనాయచలం, కునూరు,జఫర్‌గడ్ వరకు డబుల్ లైన్ రోడ్డు ప్రపోసల్ పెట్టామని త్వరలోనే మంజూరువస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో అవసరమైన వారికీ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు అవసరం లేదని, గ్రామ అభివృద్ధికి అందరం కలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కార్యకర్త పాల్గొన్నారు.

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డిని ఇటీవల టీపీసీసీ అధ్యక్షునిగా ఎన్నికైన మహేష్‌కుమార్ గౌడ్‌ను మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తన అనుచరులతో కలిసి మంగళవారం హైదరాబాదులో కలిశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. అవసరమైన మేరకు నిధులను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామిని జయ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జనగామ పిఎసిఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రామచంద్ర,ఎంపీటీసీ మెరుగు బాలరాజుగౌడ్, జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట సంజీవని ఆర్‌వీఎం హాస్పిటల్

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని అలింపూర్‌లో మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఆర్‌వీఎం హాస్పిటల్ వారు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వివిధ విభాగాల వైద్యులు గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, మైనార్టీ నాయకులు ఎండీ.నజీర్, పెదపాటి కర్ణాకర్, నిర్వాహకుడు గణేష్ రెడ్డి, వైద్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వీరనారి ఐలమ్మకు కలెక్టర్ ఘన నివాళి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ 39వ చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ భూస్వాములు, రజాకార్లు, నిజాం దొరల పెత్తనానికి వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన ధీర వనిత అయిన చాకలి ఐలమ్మ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన ఆమె చరిత్ర గురించి తెలుసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అటువంటి వీర నారీ చాకలి ఐలమ్మ మన జనగామ జిల్లాకు చెందడం చాలా గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, వివిధ శాఖల అధికారులు, రజక సంఘం అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

వీరనారి ఐలమ్మ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి















నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ కనపరిచిన ఉద్యమపటిమ నేటి ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి అని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. చిట్యాల చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం జనగామ సీపీఐ(ఎం) కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ గత పదేళ్ల రాష్ట్రంలో రాచరిక భూస్వామ్య పద్ధతిలో పరిపాలన కొనసాగిందన్నారు. ప్రజలు ప్రజా సంఘాలు పత్రికా స్వేచ్ఛను, హక్కులను కాలరాసిన పాలన సాగిందన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకునే నాథుడేలేడన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలను కమ్యూనిస్టులు బలిదానం చేసి తెలంగాణ ప్రాంతంలో జాగీర్దార్లు భూస్వాముల వద్ద ఉన్న లక్షల భూములు పేదలకు పంచిందన్నారు.పోరాటంతో సంబంధంలేని బీజేపీ సాయుధ పోరాటాన్ని వక్రీకరించి హిందూ,ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తుందన్నారు. సాయుధ పోరాటంలో అనేక మంది ముస్లింలుకూడా నైజాంకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలర్పించారన్నారు. ఫలితంగానే దేశంలో భూ సంస్కరణల చట్టం వచ్చిందనిన్నారు. చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ తప్పుడు పద్ధతులను ఎండగట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకటమల్లయ్య, కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, నాయకులు ధర్మ బిక్షం, సురేష్ నాయక్, లింగాలసుగుణ, కొండవరలక్ష్మి, గంగరబోయిన మల్లేష్ రాజ్, యాదమ్మ, అనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో...

తెలంగాణ కల్లుగీతకార్మిక సంఘం జనగామ జిల్లా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాకలి ఐలమ్మ చిత్రపటానికి కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్యతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వెంకటమల్లయ్య మాట్లాడుతూ అణగారిన కులాలకు అండదండగా దొరల ఆగ డాలకు, అరాచాలకు, ఎదుదొడ్డి నిలబడి, రోకలి బండ, కారంపొడి, కొడవళ్లతో మహోన్నత్తమైన ఉద్యమాన్ని నడిపినచరిత్ర చాకలి ఐలమ్మదన్నారు.ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా కమిటీ సభ్యులు మార్క ఉపేందర్, వడ్ల కొండ వెంకటేష్, నామాల ఎల్లేష్, వంగ వెంకటేష్, గౌడ్ వృత్తిదారుల సంఘం జి ల్లా ఉపాధ్యక్షులు కొలిపాక నరసింహులు, చెన్నూరు ఉప్పలయ్య పాల్గొన్నారు.

మహిళా శక్తికి ప్రతిక చాకలి ఐలమ్మ : ఎమ్మెల్యే కడియం

లింగాలఘణపురం : భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ పీడన నుంచి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని చాకలి ఐలమ్మ విగ్రహనికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు. ఐలమ్మ చూపిన తెగువ సామాజికంగా దిగువ ఉన్న జనానికి ప్రేరణ, స్ఫూర్తినిచ్చిందని, సాయుధ ఉద్యమ సమయంలో ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు ఎనలేనివని గుర్తు చేశారు. తెలంగాణ పౌరుషాన్ని త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. జోహార్ చాకలి ఐలమ్మ అంటూ ఎమ్మెల్యే నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు దీ కొండ రాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏదునూరి వీరయ్య , మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, ఉప్పల మధు, నాగేందర్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, కుమారస్వామి, ఆంజనేయులు, గణపతి, రజకసంఘం కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం : సీపీఐ(ఎం)

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఆశయసాధన కోసం ప్రతిఒక్కరం కృషి చేద్దామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వీరవనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు గోసంగి శంకరయ్య, మబ్బు ఉప్పలయ్య, కృష్ణమూర్తి, సిహెచ్.ఉప్పలయ్య, బేగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

కొడకండ్ల : నిజాం నవాబులకు ఎదురెళ్లి పోరాడి భూమి కోసం, భుక్తి కోసం అహర్నిశలు కృషిచేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం బస్టాండ్ చౌరస్తా వద్ద ఉన్న అమరులస్థూపం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దూదిగాని నాగరాజు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని కొడవటూరు తెలంగాణ తల్లి వీరనారి, ఉద్యమమే ఊపిరిగా పేదల అభివద్ధే ధ్యేయంగా వెట్టిచాకిరి విముక్తిని పారదోలి, భూమి కోసం, భుక్తికోసం పోరాడిన ధీశాలి, రజక జాతి ఆణిముత్యం తల్లి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని రజకసంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొడవటూరు రజకసంఘం అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ మాట్లాడుతూ విస్నూరు దొర అరాచకాలకు ఎదురించి దున్నే వారిదే భూమి అని, నిజాం పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, భూస్వామ్య పెత్తం దారులను ఎదురించి, పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన దీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిన్నలాపురం ఎల్లయ్య ,శ్రీనివాస్, అశోక్ ,కుమార్, శశి కుమార్, శివకుమార్, భాస్కర్, రాజు, రఘు, శ్రీధర్, రాజు,అజయ్, కార్తీక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : మండలంలోని తమ్మడపల్లి (జి)లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి.షబానా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవాడిదే భూమి, వెట్టి చాకిరి నశించాలి అనే నినాదాలతో పోరాటాన్ని రగిలించిన వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. దేశ్‌ముఖ్ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి దున్నేవాడికే భూమి దక్కాలని పండించిన పంటను దొరలు స్వాధీనం చేసుకుంటే ఎదురుపడి ఆ పంట మాది ముట్టుకోవద్దు ఖబర్దార్ అని ఎదురు తిరిగిన వీరనారి చిట్యాల ఐలమ్మ ,నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి మైరూ రజియా ,శాదాబి, రంగు ఉమా, బెజ్జం గౌరమ్మ ,ఎండి అలీమా, పల్లె రాధిక, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత, నైతికత లేదు

- ఎన్ని కలలు కన్నా... ఉప ఎన్నిక రాదు
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ, ఆ నాయకులు గతాన్ని మరిచి ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఇతర పార్టీల నుంచి ఫిరాయింపులకు పాల్పడి, నిస్సిగ్గుగా మంత్రి పదవులు కట్టబెట్టిన బీఆర్ఎస్ పార్టీకి, నాయకులకు గాని ఫిరాయింపులపై మాట్లాడే అర్హత, నైతికత లేదని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇచ్చారని నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు సేవచేసే బాధ్యతతనపై ఉందని ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడినిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని విమర్శించే వాళ్ళనోర్లు మూయిస్తానని అన్నారు.

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు సంబంధించి హైకోర్టు ఒక తీర్పు ఇచ్చిందని ఇప్పటి వరకు పత్రికల్లో చూసామే తప్ప ఒరిజినల్ అందలేదన్నారు. కాపీఅందిన తర్వాత పార్టీ, న్యాయ నిపుణులతో మాట్లాడి, భవిష్యత్తు కార్యచరణ తీసుకో వడం జరుగుతుందన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో గతంలో సుప్రీం కోర్టు రెండు భిన్నమైన తీర్పు లిచ్చిందని, తెలంగాణ హైకోర్టుసైతం గతంలో ఒకరకంగా, ఇప్పుడు ఒకరకమైన తీర్పునిచ్చిందని, గతంలో తెలంగాణ డివిజన్ బెంచ్‌స్పీకర్ ఏరకమైన డైరెక్షన్ ఇవ్వలేమని, ప్రస్తుతం సింగిల్ జడ్జి మాత్రం సెకండరీ లెజిస్ట్రేచర్ ఇచ్చారని తెలిపారు. నాలుగు వారాల్లోపు షెడ్యూల్ తమకు అందజేయాలని, ఏదేమైనా ఈ తీర్పు నేపథ్యంలో సాధ్యసాధ్యాలను పరిశీలించి న్యాయ నిపుణుల సలహాతో డివిజన్ బెంచ్ సంప్రదించనున్నట్లు అన్నారు. అటుతర్వాత పలుదశలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది అప్పుడేఏదో జరిగిపోయినట్లుగా లోటపట పెదవులకు నక్కలు ఆశ పడ్డ చందంగా మాట్లాడుతున్నారన్నారు. వారి అజ్ఞానాని కి జాలిపడుతున్నారని, రేపే ఉపఎన్నికలు వస్తాయ న్నట్టుగా మాట్లాడుతున్నారని, అసలు వస్తాయా రావా.. అని చెప్పే పరిస్థితి లేదన్నారు. కోర్టు తీర్పులు గౌరవించాల్సిన బాధ్యత తనపై ఉన్నదన్నారు. విచిత్రం ఏమిటంటే 2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 38 మంది ఎమ్మెల్యేలను, ప్రోత్సహించి పార్టీ ఫిరాయింపులు చేయించుకున్నా, ఎవరిపై అనర్హత వేటు పడలేదని, కాంగ్రెస్, టిడిపి, వైయస్సార్సీపి, సిపిఐ శాసనసభ పక్షాలను సైతం విలీనం చేసుకున్నారని, మొదటి విడతలో శ్రీనివాస్‌రెడ్డి, రెండవ విడుదల సబితాఇంద్రారెడ్డి మంత్రులయ్యారని గుర్తుచేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌ను అభివృద్ధిలో అగ్రభాగాన నిలపడమే తన సంకల్పమని, ఓర్వలేని వాళ్లు ఎన్ని కలలు కన్నా ఉప ఎన్నిక రాదని అన్నారు.

హెచ్‌ఎంల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర రమేష్

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన ఎంపీఎస్ హెచ్‌ఎంల సమావేశంలో ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మంగళవారం హెడ్మాస్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శ్రేయస్సుకు, పాఠశాలల బలోపేతానికి తనవంతు కషి చేస్తానని చెప్పారు. పిఎస్ హెడ్మాస్టర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను (ఎంపీఈవో) మండల పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గా, (ఎంఎన్ఓ) మండల నోడల్‌ఆఫీసర్‌గా పదోన్నతులు కల్పించి, పాఠశాలల తనిఖీ చేసే అధికారాన్ని కల్పించాలని కోరారు. పాఠశాల సముదాయ కేంద్రాల (స్కూల్ కాంప్లెక్స్)కు బదులు, గతంలో మాదిరి టిసిసెంటర్లను పునరుద్ధరించి ప్రాథమిక హెచ్‌ఎంలు ఆయా టీసికేంద్రాల పరిధిలోని ఉపాధ్యాయుల, సిబ్బంది జీతభత్యాలు చేసే విధంగా డిడిఓ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన మెమొరండాన్ని త్వరలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు అందజేయనున్నట్లు తెలియచేశారు.

ఎల్లమ్మ గడ్డ తండాను జీపీగా ప్రకటించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



ఎల్లమ్మ గడ్డ తండాను గ్రామపంచాయతీగా ప్రకటించేందుకు దృష్టి పెట్టాలని ఎల్లమ్మగడ్డ తండా వాసులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కోరారు. మంగళవారం తండావా సులు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎల్లమ్మ గడ్డ తండాలో గిరిజనులు అధికంగా ఉన్నారని, ఉమ్మడి బమ్మెర గ్రామపంచాయతీ నుండి ఎల్లమ్మగడ్డాను విడదీసి అయ్యంగారి పల్లిలో విలీనం చేశారని తెలిపారు. ప్రత్యేక గ్రామపంచాయతీగా ఎల్లమ్మ గడ్డకు అర్హత ఉన్నప్పటికీ గత పాలకులు నిర్లక్ష్యం చేసి అయ్యంగారి పల్లిని ఎల్లమ్మ గడ్డ తండా గిరిజనుల ఓట్లతో గ్రామపంచాయతీగా చేశారని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక గ్రామపంచాయతీగా ప్రకటించేందుకు దృష్టి పెడతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బానోతు రమేష్ నాయక్ తోపాటు తండావాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులందరికీ లబ్ది

- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన పేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంతో పాటు పాలకుర్తి రైతువేదికలో పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ గత పాలకులు అర్హులైన లబ్దిదారులకు చెక్కులు అందించకుండానే అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. పార్టీలకతీ తంగా సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారా యణ, పాలకుర్తి, కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్, ధారావత్ సురేష్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగంకుమార్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్‌గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఐలేష్ హరీష్, మనమ్మ, మేడారపు సుధాకర్, భూమారంగయ్య, అడ్డూరి రవీందర్‌రావులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సుధీర్

నవతెలంగాణ-పాలకుర్తి

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సుదీర్ ప్రజలకు సూచించారు. మంగళవారం మండలంలోని పెద్ద తండా బి గ్రామపంచాయతీ శివారులో గల దుబ్బ తండాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో విష జ్వరాలు, డెంగ్యూ లాంటి జ్వరాలు ప్రబలుచున్నాయని తెలిపారు. వాటిని నివారించేందుకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. జలుబు, జ్వరం వచ్చిన అందుబాటులో ఉన్న వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె ఆసుపత్రి వైద్యాధికారి అనిల్, శంకరమ్మ, వేణు, విజయ, శోభ తదితరులు పాల్గొన్నారు.



అధికార యంత్రాంగం నిత్యం ప్రజల్లో ఉండాలి

ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



అధికార యంత్రాంగం నిత్యం ప్రజల మధ్యలో ఉండాలని, ప్రజల కోసం పనిచేయాలని ఆదమరిస్తే వేటు తప్పదని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ హెచ్చరించారు. మంగళవారం మహబూబాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో భారీ వర్షం మరదలపై అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కష్ట కాలంలో ప్రతి అధికారి ప్రజలకు రైతులకు అండగా నిలవాలని, నష్టపోయిన ప్రతి ఇంటి గడపకు వెళ్ళండి, వారి యొక్క సమస్యలను తెలుసు కోవాలన్నారు. బాగోగులను నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని, ఇలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని కోరారు. గ్రామంలో ఉన్న టువంటి రైతులు గాని నష్టపోయినటువంటి ప్రజలు గాని నాకు ఫోన్ కాల్ చేసి ఫిర్యాదు చేస్తే మాత్రం గ్రామ అధికారులు, మండల అధికారుల పైన సీరియస్ యాక్షన్ ఉంటుందన్నారు, వారికి మెమోలు జారీ చేస్తామన్నారు కష్ట కాలంలో విధులకు రాకుండా ఉన్నటువంటి ప్రతి అధికారి పైన ఖచ్చితంగా చర్యలు ఉంటాయని , వారిని ఉపేక్షించబోనని గట్టిగా హెచ్చరించారు.మహబూబాబాద్ జిల్లాను రెడ్అలర్ట్‌గా ప్రకటించినందున ఇంకా కొన్ని రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి మండలంలోని గ్రామస్థాయి నుండి మండల స్థాయి, జిల్లా స్థాయి వరకు అధికారులు ప్రతి నిమిషం అధికారులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ భగవాన్ రెడ్డి ఎంపీడీవో అధికారులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించాలి

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణ మున్సిపాలిటీలోని వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలకు నివేదికలు సమర్పించాలని చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో భారీ వర్షాల కారణంగా వార్డుల్లో తక్షణం చేపట్టవలసిన చర్యలకు సంబంధించి మున్సిపల్ వార్డు అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో భారీ వర్షాలు కురిసిన కారణంగా చేపట్టవలసిన చర్యలు కొరకు మున్సిపల్ వార్డుల్లోని వరద మూలంగా వచ్చిన శిధిలాల తొలగింపు, వరద ప్రభావిత ప్రాంతాలు గుర్తించడం, డ్రైనేజీలలో మట్టి తొలగింపు, వరద కాలువలు, మురుగు కాలువలు, నీటి పైపులైన్లు, విద్యుత్ స్తంభాలు పునరుద్ధరణ మరమ్మత్తులు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు చేపట్టుటకు సమస్యలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, డీఈ ఉపేందర్, మేనేజర్ శ్రీధర్ టీపీవో సాయిరాం, మున్సిపల్ వార్డు అధికారులు పాల్గొన్నారు.

తొర్రూర్ తహసీల్దార్‌గా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-తొర్రూర్



తొర్రూరు మండల నూతన తహసీల్దార్‌గా శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. తొర్రూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న వినోద్ కుమార్ స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టగా, సిద్దిపేటలో పనిచేస్తున్న శ్రీనివాస్ తొర్రూరు తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు.

పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాలి: ఎస్ఎఫ్ఐ

విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆజాద్‌కి వినతిపత్రం

నవతెలంగాణ-మహబూబాబాద్




జిల్లాలో తీవ్ర వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మత్తులు చేపించాలని, అవసరమైన చోట నూతన భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆజాద్‌కి వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. రోడ్లు కొట్టుకుపోవడం వల్ల చాలామంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. వెంటనే రోడ్ల మరమ్మత్తులు చేపించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గుగులోత్ సూర్య ప్రకాష్, జిల్లా కన్వీనర్ కమిటీ సభ్యులు గుండ్ల రాకేష్, నాయకులు లక్ష్మణ్ మహేష్, శ్రావణ్‌లు పాల్గొన్నారు.

తొర్రూరు మున్సిపాలిటీలో చెత్త సమస్య

రోగాలతో ఇబ్బందులు పడుతున్న హచ్చుతండా వాసులు

రోడ్డుపై గిరిజనుల నిరసన

నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూర్ రూరల్:



తొర్రూరు మున్సిపాలిటీకి చెత్త తరలింపు తలనొప్పిగా మారింది. డివిజన్ కేంద్రం, మండల కేంద్రం, మున్సిపాలిటీ కేంద్రమైన తొర్రూరు పట్టణంలో డంపింగ్ యార్డ్ లేకపోవడం వలన రోజురోజుకు చెత్త సమస్య తీవ్రమవుతున్నది. డంపింగ్ యార్డ్ లేకపోవడం వలన సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పోస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని నెలలుగా చెత్తను సేకరించి చుట్టుపక్కల ఉన్న పాత బావి బొందల్లో, పట్టణానికి శివారులో డంప్ చేసేవారు. ఇటీవల వర్షాలు పడుతుండడంతో చెత్త మరింత రావడం వాటిని తరలించడం పెద్ద తలనొప్పిగా మారింది. ఇదిలా ఉండగా మంగళవారం మున్సిపాలిటీ సిబ్బంది నాలుగు ట్రాక్టర్లలో చెత్తను హచ్చుతండా పక్కనే ఉన్న ఖాళీ స్థలానికి తరలించడానికి వెళ్లడంతో తండావాసులు చెత్త వాహనాలను అడ్డుకున్నారు. చెత్త తరలించడం వలన చెత్త నుండి వచ్చే దోమలు, దుర్వాసన తో మా ఆరోగ్యాలు దెబ్బతిని రోగాల పారిన పడుతున్నామని, మృత్యువాత పడుతున్నామని గిరిజనులు వాపోయారు. గతంలో కూడా ఇదే స్థలంలో పోయడంతో గిరిజనులు అడ్డుకొని అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశారు. అయినా సమస్య పరిష్కారానికి రాలేదు. అప్పటికప్పుడు మున్సిపల్ పాలకవర్గం సమావేశమై రూ.20 లక్షలు కేటాయించి ఖాళీ స్థలం చుట్టూ ప్రహరీ గోడ కట్టి గిరిజనులకు ఎలాంటి దుర్వాసన రాకుండా చేస్తామని అధికారులు ప్రకటించారు. కేటాయించిన రూ.20 లక్షలు ఏమైనాయని వారు ప్రశ్నిస్తున్నారు. నేటికీ రూపాయి ఖర్చు పెట్టకపోవడంతో గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ సమస్య మొదటికి వచ్చిందని ఎట్టి పరిస్థితుల్లో తండా పక్కన చెత్తను పోయడానికి వీలులేదని తెగేసి చెబుతున్నారు. మా ప్రాణాలు తీయాలంటే చెత్తను డంప్ చేయండి లేకుంటే చెత్తను వేరే ప్రాంతంలో డంప్ చేయండని గిరిజనులు వాపోయారు. ఇదిలా ఉండగా పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి గిరిజనులతో మాట్లాడారు. అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చి వారి ధర్నాను విరమింప చేశారు.

దంతాలపల్లి తహసీల్దార్‌గా చంద్రరాజేశ్వర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ- దంతాలపల్లి

దంతాలపల్లి మండల తహసీల్దార్ గా కాటం చంద్రరాజేశ్వర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కామారెడ్డి జిల్లా నుండి బదిలీపై మండల కేంద్రానికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీనివాసరావు పదవీ విరమణ పొందారు. ఈసందర్భంగా నూతన తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్‌కి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నజీముద్దీన్, యాకయ్య తదితరులున్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని రోగులతో నిండి ఉన్న వార్డులను పరిశీలించారు. వైద్యం సక్రమంగా అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని విధుల్లో ఉన్న డాక్టర్లకు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని ఆదేశించారు. ఈ తనిఖీలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, మండల పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న, జిల్లా నాయకులు వాంకుడోత్ కొమ్మాలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు .

మానుకోటను మింగిన కబ్జాలు..!

సగానికి పైగా చెరువులు అన్యాక్రాంతం
ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లలో అక్రమ కట్టడాలు
అధికారుల అవినీతి.. వరదలకు మూలం..
గత ప్రభుత్వంలో బరితెగించిన భూ బకాసురులు
భారీ వరదలకు ఇదే కారణమా..?
తప్పుడు సర్వే నెంబర్లతో అనుమతులు..
రెవెన్యూ సర్వేయర్ల ఇష్టారాజ్యం..
ఐబీ అధికార యంత్రాంగం అవినీతిమయం..
వరద ప్రమాద ప్రాంతంలో మానుకోట

నవతెలంగాణ-మహబూబాబాద్

చెరువుల దురాక్రమణ... నాలాల ఆక్రమణ.. శిఖం భూముల అన్యాక్రాంతం.. ఎఫ్‌టీఎల్ భూములలో అక్రమ కట్టడాలు... వరద ప్రవాహానికి అడ్డుగా భవనాలు... నాళాలు కుదించి నిర్మాణాలు.. కుంటలు కనుమరుగు.. చెరువుల చుట్టూ అక్రమ కట్టడాలు... శిఖం భూములలో అక్రమ వెంచర్లు.... చెరువు కట్టల వద్ద భారీ భవనాలు... చెరువుల చుట్టూ వేడుకల మందిరాలు.. గత ప్రభుత్వ హయాంలో బరితెగించిన భూ బకాసురులు.. కుంటలను మింగిన రియల్ వ్యాపారులు... ఎఫ్‌టీఎల్ భూములలో వైకుంఠధామాలు.. శిఖం భూములలో దేవాలయాలు.. చెరువు శిఖం భూములను తప్పుడు సర్వే నెంబర్లతో అన్యాక్రాంతం.. రెవిన్యూ అధికారుల ఇష్టారాజ్యం.. రెవిన్యూ సర్వేయర్ల భూదాహం.. నీటిపారుదల శాఖలో కాసుల కక్కుర్తి.. మహబూబాబాద్ పట్టణం మునిగిపోవడానికి చెరువుల దురాక్రమనే కారణమని జిల్లా ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. రాజకీయ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుమ్మక్కై అధికారులతో తప్పుడు సర్వే నెంబర్లతో చెరువు భూములను కాజేశారు. గతంలో సేవారంగంలో ఉన్న రాజకీయ నాయకులు ప్రస్తుతం రియల్ ఎస్టేట్ బిల్డర్స్ కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తారు ఇంకేముంది అధికార పలుకుబడితో రాజకీయ అండదండలతో చెరువులను, శిఖం భూములను ఎఫ్టీఎల్ భూములను కబ్జా చేసేశారు అందిన కాడికి దండుకున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు రియల్ ఎస్టేట్ వ్యాపార భూదాహానికి కాసుల కక్కుర్తికి మానుకోట పట్టణం మునిగిపోయే పరిస్థితి వచ్చింది.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మానుకోట పట్టణంలో ఉన్న చెరువులు పొంగిపొర్లి పట్టణం చుట్టుపక్కల శివారు కాలనీలు మునిగిపోయాయి. గృహాలు కూలిపోయాయి. ప్రజలు నిరాశ్రయులయ్యారు. మానుకోట పట్టణం చుట్టూ వరద ముంచెత్తింది. మూడు రోజులపాటు రాకపోకలు స్తంభించి పోవడంతో ప్రజలు తల్లడిల్లిపోయారు.

ద్వీపంగా మారిన మహబూబాబాద్..

భారీ వరదల మూలంగా మహబూబాబాద్ పట్టణం ద్వీపంగా మారింది ఎటు పోలేని పరిస్థితి నెలకొంది. మహబూబాబాద్ పట్టణం చుట్టూ వరద ముంచెత్తింది. పట్టణంలో ఉన్న బంధం చెరువుకు భారీ వరద గండివలన మహబూబాబాద్ పట్టణం నుంచి కురవి వెళ్లే రహదారికి రెండు చోట్ల రోడ్డు పొంగిపొర్లడంతో రహదారులు మూసివేశారు. మహబూబాబాద్ నుండి ఇల్లందు వెళ్లే రహదారిలో ఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డుపై నుంచి వరద వెళ్లడంతో రోడ్డు మూసివేశారు మహబూబాబాద్ నుంచి నర్సంపేట వెళ్లే రహదారిలో జమానపల్లి వద్ద రోడ్డుపై నుంచి వరద వెళ్లడంతో రాకపోకలు రద్దు చేశారు. మహబూబాబాద్ నుంచి కేసముద్రం వెళ్లే రహదారిలో డిగ్రీ కళాశాల దాటిన తర్వాత భారీ వరద రోడ్డుపై నుంచి వెళ్లడంతో రాకపోకలు బంద్ చేశారు



మహబూబాబాద్ నుంచి తాళ్ల పూసలపెల్లి వెళ్లే రహదారిలో అయోధ్య చెరువు పొంగి గండ్లు పడడంతో రైల్వే ట్రాక్ కొట్టుకుపోయింది. రోడ్డుపై నుంచి వరద పోయింది. రాకపోకలు స్తంభించిపోయాయి. మహబూబాబాద్ నుంచి తొర్రూరు వెళ్లే రహదారి రావిరాల చెరువు కట్ట తెగడంతో రోడ్డుపై నుంచి నీళ్లు వెళ్లడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. దీపంగా మారిపోయింది చుట్టూ రాకపోకలు స్తంభించిపోయాయి.

మానుకోట పట్టణ చెరువుల అన్యాక్రాంతం.. చెరువు శిఖం ఎఫ్‌టీఎల్‌లో అక్రమ కట్టడాలు..

మహబూబాబాద్ పట్టణంలో మొత్తం 11 చెరువులు ఉన్నాయి. ఈచెరువుల పరిధిలోని శిఖం భూములు అన్ని అన్యక్రాంతమయ్యాయి. మున్సిపల్, రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులు అవినీతి మూలంగా విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు వెలిశాయి. బంధం చెరువు నిజం చెరువు చుట్టూ అపార్టుమెంట్లు కట్టించారు. వివిధ చెరువుల శిఖం భూములు, చెరువు కట్టలు మత్తడి ప్రాంతాలు, నాళాలు దురాక్రమణ కావడంతో నీరు స్వేచ్ఛగా వెళ్లే దారి లేక గృహాల్లోకి త్వరపడింది. ఫలితంగా మానుకోట పట్టణం మునిగిపోయే పరిస్థితి నెలకొంది.

బంధం చెరువు చుట్టూ అక్రమ కట్టడాలు..!

మహబూబాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్న బంధం చెరువు చుట్టూ అక్రమ కట్టడాలు వెలిశాయి. బంధం చెరువు మధ్య నుంచి రోడ్డు వేయడంతో గృహాలు వెలిశాయి. అంతేగాక బంధం చెరువు పడమర వైపు అక్రమంగా చెరువులలో మట్టి పోసి పూడ్చి అక్రమ భవనాలు నిర్మించారు. కాకతీయుల కాలంనాటి కట్టిన చెరువు గత 50 ఏళ్లలో.... ఎప్పుడు పొంగిన దాఖలాలు లేవు. చెరువు ఎఫ్‌టీఎల్ శిఖం బఫర్ జోన్‌లలో భవనాలు నిర్మించడంతో నీరు నిలిచే పరిస్థితి లేక చెరువు కట్ట తెగి గృహాలు మునిగే పరిస్థితి వచ్చింది. ఈ చెరువు 307/1 సర్వే నెంబర్ లో ఉండగా 160 ఎకరాల ఆయకట్టు ఉండగా 47.20 ఎకరాల ఎఫ్‌టీఎల్ ఉంది 11.83 ఎకరాల శిఖం భూమి ఉంది. మొత్తం చెరువు చుట్టూ ఆక్రమణ కట్టడాలు నిర్మించడంతో ప్రస్తుతం 10 ఎకరాల విస్తీర్ణం కూడా లేదని ప్రజలు అంటున్నారు. చెరువు మత్తడి నీరు పోయే నాలను దురాక్రమణ చేసి వెంచర్లు చేసి విక్రయించారు. దీంతో చెరువు మత్తడి నీరు పోయే మార్గం లేక చెరువు కట్ట తెగి 50 పైగా గృహాలు నీట మునిగాయి..

కంబాల చెరువులో అక్రమ భవనాలు..

మహబూబాబాద్ నుండి రజాల్పేట వెళ్లే రహదారిలో ఉన్న కంబాల చెరువులో ఆక్రమ భవనాలు నిర్మించడంతో కంబాల చెరువు భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది కంబాల చెరువుకు ఎదురుగా నూతన కలెక్టరేట్ భవనం నిర్మించడంతో ఆ ప్రాంతానికి భారీగా ధరలు పెరిగాయి దాంతో కంబాల చెరువు చుట్టూ ఉన్న శిఖం భూములు ఎఫ్‌టీఎల్ భూములను భవనాలు నిర్మించారు. చెరువు నీటిలో అక్రమ వెంచర్లు వేసి విక్రయించారు. కలెక్టరేట్ భవనానికి ఎదురుగా ఈ చెరువు ఉండడంతో కొద్దికొద్దిగా మట్టి పోసి చెరువు పూడ్చుకుంటూ వచ్చారు. ఈ చెరువు 442 సర్వే నెంబర్ లో ఉండగా 230 ఎకరాల ఆయకట్టు 56.29 ఎకరాల ఎఫ్‌టీఎల్ 33.99 శిఖం భూమి ఉండాలి కాని ఈచెరువు చాలా ప్రాంతం అన్యాక్రాంతమైంది. ఈ చెరువు పొంగి పొర్లడం మూలంగా బంధం చెరువు నిండి రోడ్లు స్తంభించిపోయాయి. మానుకోటకు ఖమ్మంకు రహదారి కట్ అయింది.

నిజాం చెరువు చుట్టూ కబ్జాలు..

మహబూబాబాద్ పట్టణంలోని నిజాం చెరువు చుట్టూ కబ్జాలు చేసి అక్రమ కట్టడాలు నిర్మించారు. ఈ చెరువు చుట్టూ రాజకీయ నాయకులు వెంచర్లు వేసి అక్రమంగా విక్రయించారు. నిజాం చెరువు 642 సర్వే నెంబర్లు ఉండగా 60 ఎకరాల ఆయకట్టు 27.23 ఎకరాలు, ఎఫ్‌టీఎల్ 13.84 ఎకరాల శిఖం భూమి రికార్డులో ఉంది కాని ఈ చెరువు చాలా వరకు అన్యక్రాంతమైందని అధికారులు అంటున్నారు. ఈచెరువు మధ్యలో వేసిన రోడ్డును ఈమధ్యనే తొలగించారు. దాని మూలంగానే మానుకోటకు కేసముద్రంకి రహదారి రాకపోకలు స్తంభించిపోయాయి.

ఆమూడు కుంటలు కనుమరుగు..

మహబూబాబాద్ పట్టణంలోని మూడు కుంటలు కనుమరుగవుతున్నాయి. మహబూబాబాద్ పట్టణంలోని నీటిపారుల శాఖ రికార్డులో ఉన్న ఒక మూడు కుంటలు కనుమరుగు అయ్యే పరిస్థితి నెలకొంది. సమారాకుంటా, కనాయకుంట, ముకుందానీకుంటలు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. ఈ మూడు కుంటలు పూర్తిగా కుదించి వేయబడ్డాయి. ఇందులో సమారాకుంట సర్వేనెంబర్581 లో ఉండగా ఇందులో ఆయకట్టు 25 ఎకరాలు ఎఫ్‌టీఎల్ 3.37 ఎకరాలు శిఖం భూమి 3.37 ఎకరాల ఉన్నట్లు చూపుతుంది. వాస్తవానికి ఈకుంట పూర్తిగా కుదించుకుపోయింది. ఇకపోతే కనాయకుంట ఈ కుంట సర్వే నెంబరు 408 లో ఉండగా 40 ఎకరాల ఆయకట్టు 8.54 ఎకరాల ఎఫ్‌టీఎల్ 8.54 శిఖం భూమి ఉన్నట్లుగా రికార్డులో ఉంది. ఈకుంట కూడా పూర్తిగా కుదించుకుపోయింది. అలాగే ముకుందానికుంట ఈ కుంట సర్వే నెంబర్ కూడా రికార్డులు లేవు, కేవలం 30 ఎకరాల ఆయకట్టు ఉండగా 2.10 ఎకరాల ఎఫ్‌టీఎల్ మాత్రమే ఉంది. మిగిలిన వివరాలు రికార్డులలో కూడా లేవు అంటే ఈ కుంట పూర్తిగా కనుమరుగైనట్లుగా తెలుస్తుంది.

వివిధ కుంటల వివరాలు..

మహబూబాబాద్ పట్టణంలోని కృష్ణ సాయికుంట పోతిరెడ్డికుంట, జగన్నాధకుంట, గుండ్లకుంట, రామ్ భద్ర చెరువు చుట్టూ నివాస గృహాలు వెలిశాయి. ఈచెరువులకు రావాల్సిన నాళాలు కుదించిపోయాయి. చెరువు నుంచి మత్తడి నీరు బయటకు వెళ్లే నాళాలు కుదించి వేయడం వల్ల చెరువులలో వరద పెరిగింది. చెరువుల వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణ సాయి కుంట 552 బై టు సర్వే నెంబర్లు ఉండగా 28 ఎకరాల ఆయకట్టు 6.14 ఎకరాల ఎఫ్‌టీఎల్ 6.14 ఎకరాల శిఖం భూమి ఉన్నది. అలాగే పోతిరెడ్డి కుంట 431 సర్వే నెంబర్లు ఉండగా 55 ఎకరాల అయకట్టు 8.90 ఎకరాల ఎఫ్‌టీఎల్ 8.90 ఎకరాల శిఖం భూమి ఉంది. అలాగే జన్నాధ చెరువు 282 సర్వే నెంబర్ లో ఉండగా 230 ఎకరాల ఆయకట్టు 8.03 ఎకరాల ఎఫ్‌టీ ఎల్ 8.03 ఎకరాల శిఖం భూమి ఉంది. అలాగే గుండ్లకుంట 302 సర్వే నెంబర్లు ఉండగా 60 ఎకరాల ఆయకట్టు ఉండగా 4.54 ఎకరాల ఎఫ్‌టీఎల్ 3.72 ఎకరాల శిఖం భూమి ఉంది. అలాగే రామ్ భద్ర చెరువు ఆయకట్టు 50 ఎకరాలు ఉండగా 18.66 ఎకరాల ఎఫ్‌టీఎల్ 18.66 ఎకరాల శిఖం భూమి ఉంది. పట్టణంలో వివిధ చెరువులు దురాక్రమణ కావడం నాలాలు అక్రమణ మూలంగానే వరదలు వచ్చినాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా చెరువులను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల్లోకి వెళ్ళండి.. సమస్యలను పరిష్కరించండి..

అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలి..
విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు
ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-గూడూరు



ప్రజల్లోకి వెళ్ళండి.. ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించండి... అధికారులు సమన్వ యంతో విధులు నిర్వహించి ప్రజలకు సేవలందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరస్వామి అధ్యక్షతన మండలంలోని వివిధ శాఖల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా అకాల వర్షంతో మండలంలో పాడైన రోడ్లు, విద్యుత్తు వ్యవస్థ, వివిధ గ్రామాల్లో పారిశుద్ధం, మిషన్ భగీరథ తాగునీరు. వైద్యశాఖ, నీటిపారుదల శాఖలపై సమీక్ష నిర్వహించారు. మొదట నీటిపారుదల శాఖను సమీక్షకు పిలవడంతో అందుబాటులో లేకపోవడంతో తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. తదుపరి విద్యుత్ శాఖ పై ఏడీఏ కవిత తో సమీక్షించారు. మండలంలోని రాములు తండా, చిర్రకుంట తండా, అకాల వర్షంతో విద్యుత్ సమస్యలు ఉన్నాయని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ఏడిఏ తెలిపారు. తదుపరి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ వ్యవస్థ ప్రతిష్ఠంగా ఉండాలని, ఎప్పటికప్పుడు కింది స్థాయి సిబ్బందితో గుర్తించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తక్షణమే చీరకుంట తండా, రాములు తండా, బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని ఏడీఏకు ఆదేశించారు వ్యవసాయ శాఖకు సంబంధించిన సమీక్షలో మండలంలో సుమారు 1200 ఎకరాలలో ఈ వర్షాల ప్రభావం ద్వారా పలు పంటలు నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచన వేశామని ఏఈఓలంతా ఆయా సెక్టార్ల వారిగా సర్వేలు నిర్వహిస్తున్నారని ఏవో అబ్దుల్ మాలిక్ తెలిపారు. వ్యవసాయ రంగంపై రైతులకు బలమైన నమ్మకం వచ్చే విధంగా సర్వే నిర్వహించి రైతులందరికీ న్యాయం జరిగే విధంగా క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ సిబ్బంది విధులు నిర్వహించి నివేదిక అందజేయాలని, తద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ముఖ్యంగా రుణమాఫీ కాని రైతులు డాటా సెక్టార్ల వారిగా గుర్తించి తక్షణమే ఎందుకు రుణమాఫీ కాలేదని నివేదిక అందజేయాలని వారందరికీ తగు న్యాయం చేయాలని, వ్యవసాయ శాఖ బ్యాంకర్లు సమన్వయంతో రుణమాఫీ రైతులందరికీ వర్తించే విధంగా కృషి చేయాలన్నారు. నీటిపారుదల శాఖ సమీక్షలో మండలంలో వర్షాల ప్రభావంతో మండలంలోని చెరువుల కుంటలు ఫీడర్ ఛానల్ ల పరిస్థితిపై నీటిపారుదల శాఖ ఏ ఈ శ్రీదేవి తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికార యంత్రాంగం అంతా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని, ప్రజా పాలన లక్ష్యంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈసమీక్ష సమావేశంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్. డీసీసీబీ బ్యాంకు మేనేజర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అర్హులైన రైతులందరికీ తప్పక రుణాలు అందేలా చూడాలని ఆదేశించారు. ఈసమీక్ష సమావేశంలో గూడూరు మండల స్పెషల్ ఆఫీసర్ అజ్మీర శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి. వివిధ శాఖల అధికారులు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి

అఖిల భారత రైతు కులీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న
అదనపు కలెక్టర్ డేవిడ్‌కి వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో గత వారంరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ఊర్లు ఏర్లు అన్ని ఏకమై వందలాది గ్రామాలు జల దిగ్బంధమయ్యాయని, తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత రైతు కూలీ సంఘం కేఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం గత ఎనిమిది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించి జిల్లా జాయింట్ కలెక్టర్ డేవిడ్ కి కలిసి జరిగిన నష్టంపై వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జి.సక్రు నాయకులు సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న, ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సామ పాపయ్య, యాకయ్య, భూక్య సూర్యలు పాల్గొన్నారు.

ఇంటికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి

సీపీఐ(ఎం) పార్టీ నాయకులు నాగయ్య, గంధసిరి శ్రీనివాస్, కృష్ణయ్య
అధికారులకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్

భారీ వర్షాల మూలంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.50వేల నష్ట పరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం)నాయకులు నాగయ్య గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య డిమాండ్‌లు చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సభలో గ్రామ సమస్యల గురించి అధికారులకు వినతి పత్రం ఇచ్చి మాట్లాడారు. కూలిపోయిన ఇండ్లను ఇందిరమ్మ పథకం కింద నూతన ఇళ్లను తక్షణమే మంజూరు చేయాలని. కోరారు. చెంచు కాలనీ, గొల్ల బజార్, ఎస్సీ కాలనీలు, సీపీఐ(ఎం) 747 కాలనీలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, కావున వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, నష్టపరిహారం చెల్లించాలన్నారు. అదేవిదంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పేద ప్రజలను ఇప్పటివరకు అధికారులు పరామర్శించలేదన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు మాలోత్ కిషన్‌నాయక్, గంధసిరి జ్యోతిబసు, నిమ్మశెట్టి మురళి, కొలిపాక వీరేందర్, జి.పద్మ, రాజన్న, సమ్మయ్య, గంగవ్వ లక్ష్మిలు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత
పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



వరద బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల చిన్న నరసయ్య ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రమాదవశాత్తు వరదలో పడి మృతి చెందారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించడంతో మంగళవారం ఆ చెక్కును నరసయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. వరదల కారణంగా మృతి చెందిన ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించిందన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మేరుగు మల్లేశం గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మొగుళ్ల లింగన్న గౌడ్, నాయకులు తోలుపునూరి వెంకన్న, గండి మల్లయ్య, వెంకన్న, బానోతు హుస్సేన్, బోలగాని రమేష్, మద్దెల చిన్న సురేష్, గుండాల వెంకన్న, నాగార్జున, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) చేయూత

నవతెలంగాణ -మరిపెడ

ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు ఆకేరు పరివాహ ప్రాంతంలో ముంపు గురైన వారిలో జర్నలిస్టులు వంకాయలపాటి తిరుమలరావు, మాలోత్ తిరుపతినాయక్‌లు ఉన్నారు. వారికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) బాసటగా నిలిచింది. మంగళవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఊల్లెపల్లి, భూక్యతండాలను సందర్శించి వారికి ధైర్యం చెప్పారు. మీకు మేము అండగా ఉన్నామని భరోసా కల్పించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెల 31 నుండి నెల2 వరకు 18 గంటలు కురిసిన భారీ వర్షాలకు ఆకేరు పరిహాక ప్రాంతం నీట మునిగిన విషయం తెలిసిందేనన్నారు. ఈ ప్రాంతంలో ఇద్దరు జర్నలిస్టులు తన కుటుంబాలను వెంటబెట్టుకొని బిక్కుబిక్కుమంటూ బతికి బయటపడ్డారని తెలిపారు. వరద తీవ్రతతో తీవ్రంగా నష్టపోయిన జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) బాసటగా ఉంటుందని తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో తిరుమల రావుకు రూ.ఐదు వేలు, తిరుపతి నాయక్‌లకు రూ.5 వేలు వారిద్దరికి రూ.10 వేలను ఆర్థిక తోడ్పాటును అందించి చేయూత నిచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు. అంతేగాక ఇటీవల కాలంలో వరద బాధితుల కోసం టీయుడబ్ల్యూ జే (ఐజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సహకారంతో సీఎం సహాయక నిధిని సేకరించినట్లు తెలిపారు. దానికి మరిపెడ మండలం నుండి కృషిచేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండీ రియాజ్ పాషాను ఈ సందర్భంగా అభినందిస్తూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య, మరిపెడ మండలం కార్యదర్శి మచ్చ రాజేష్, కురవి మండల అధ్యక్షులు గుంట సురేష్, జర్నలిస్టులు పసునూటి వేణుగోపాల్, పోతుల గోవర్ధన్, బోడ శ్రీనివాస్, ప్రవీణ్ నాయక్, శ్రీకుమార్, శ్రీశైలం, దీపక్ తదితరులు ఉన్నారు.

కామ్రేడ్ ముద్దం చెన్న కృష్ణారెడ్డి మరణం సీపీఐకి తీరనిలోటు.

బి.విజయ సారధి, సీపీఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి.

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



కామ్రేడ్ ముద్దం చెన్న కృష్ణారెడ్డి మరణం సీపీఐ పార్టీకి తీరని లోటని మహబూబాబాద్ జిల్లా సీపీఐ కార్యదర్శి బి.విజయ సారథి అన్నారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సీనియర్ నాయకులు కామ్రేడ్ ముద్దం చెన్న కృష్ణారెడ్డి మరణించిన సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావులు మాట్లాడుతూ అమ్మాపురం గ్రామ సీపీఐ సీనియర్ నాయకులు , సుదీర్ఘకాలం గ్రామ కార్యదర్శిగా పనిచేసి గ్రామంలో కమ్యూనిస్టు పార్టీనీ బలోపేతం చేసిన కామ్రేడ్. ముద్దం చెన్న కృష్ణారెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో ప్రముఖ పాత్ర వహించారని చెప్పారు. భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ కార్యదర్శిగా, మండల సమితి సభ్యులుగా పేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్నారని వారి కుటుంబం భారత కమ్యూనిస్టు పార్టీకి ఎంతగానో సేవలు అందించారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఓమ. భిక్షపతి, వారిపెల్లి వెంకన్న, సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్, గ్రామ మాజీ సర్పంచ్‌లు గూడేల్లి ఐలయ్య, మామిళ్ళపల్లి రమేష్, గ్రామ కార్యదర్శి బూరుగు యాదగిరి, గణపురం లక్ష్మణ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, గూడెల్లి ఎల్లయ్య, డీహెచ్‌పీఎస్ నాయకులు, గ్రామ నాయకులు పబ్బు ఏకాంతా చారి, పంజాల పాపయ్య, సంకినేని భిక్షం, కోటగిరి కాంతం, కోటగిరి కృష్ణ, బొమ్మెర ఎల్లయ్య, పార్టీ నాయకులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 23న చలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. అనురాధ

నవతెలంగాణ-బయ్యారం:



భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు రూ. కోట్లాది నిధులు ఉన్నప్పటికీ కార్మిక సంక్షేమం కోసం వాటిని కేటాయించడం లేదని, ప్రమాదంలో మరణించిన భవన నిర్మాణ కార్మికులకు గాయపడిన కార్మిక కుటుంబాలకు సంక్షేమ బోర్డు ద్వారా నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తుందని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.అనురాధ అన్నారు. ఆసంఘం రాష్ట్ర కమిటీ సమావేశం మంగళవారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మాదంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆమె భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 23 న చలో హైదరాబాద్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాదంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 23న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర నాయకులు పులిగిల్ల బాలమల్లు, నక్కా సురేష్, రావూరి ఉపేందర్ రావు, ఎల్.క్రాంతి కుమార్, రమేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఏజెన్సీ మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలి: తుడుందెబ్బ

నవతెలంగాణ-కొత్తగూడ



ఉమ్మడి ఏజెన్సీ మండలాల్లో రోజు రోజుకు సీజనల్ వ్యాధులు అధికంగా ప్రభలుతున్నాయని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని తుడుందెబ్బ నాయకులు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలోవారు మాట్లాడుతూ.. గ్రామాలలో ఇంటింటి సర్వే చేపట్టి జ్వరం లక్షణాలు ఉన్న వారికి మందులు, దోమ తెరలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందక పోవడం తో ప్రైవేట్ ఆసుపత్రిలన్ని కిటకిటలా డుతున్నాయన్నారు. విష జ్వరాలు తగ్గక పోవడంతో నర్సంపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మ కొండ లాంటి పట్టణాలకు వెళ్ళ వలసి వస్తుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఉమ్మడి మండల కేంద్రంలో 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పూనేం సందీప్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కొత్తగూడ , మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి తుడుం దెబ్బ , కొట్టేం సంపత్, పర్శక రంజిత్ , ఈసం రాంబాబు, ఈసం కొమ్మలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో శీలం బుచ్చమ్మ, శీలం రాజిరెడ్డి (తెలుగు కవి) కార్మికుల శ్రమను గుర్తించి వారికి దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా శీలం రాజిరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుద్ధ కార్మికులు అందించిన సేవలను తాము ఎన్నటికీ మరువలేమని కార్మికులను ప్రశంసించారు. విష జ్వరాలకు ప్రభలుతున్న సమయంలో పారిశుధ్య సిబ్బంది సేవలు అందించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మీకాంత్ ఒద్దిరాజు వసంతరావు, పారిశుధ్య సిబ్బంది గుజ్జునూరి యాకమ్మ, బూర యాకలక్ష్మి, గుజ్జునూరి దేవేంద్ర, తమ్మడపల్లి సుగుణ, ఇసంపల్లి సోమక్క, ఎర్రం పార్వతమ్మ అప్పుల ఉమా, బూర ఎల్లయ్య, బొళ్ల రాములు, కోపం దాస్ ఎల్లయ్య, గుజ్జునూరి యాకయ్య, ప్రసాద్, పుర్రం భిక్షం, లింగాడపు దర్గయ్య, గుజ్జునూరి ఎల్లయ్య, బూర భిక్షం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి

నవతెలంగాణ-గార్ల:



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై యువతీ మృతి చెందిన విషాద సంఘటన మండలంలోని మద్దివంచ గ్రామ పంచాయతీ కొత్త తండా గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ధారావత్ లలిత (35) అనే వివాహిత ఇంట్లో స్నానం చేసేందుకు బట్టలు తీస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురి కాగా గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు హుటాహుటిన మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలు లలితకు భర్త, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో.. ఒకరు మృతి..

నవతెలంగాణ-పెద్దవంగర:



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పరగూడెం గ్రామానికి చెందిన శ్రీరాం వెంకన్న (48) నాయి బ్రాహ్మణ వృత్తిని కొనసాగిస్తూ, జీవనం సాగిస్తున్నారు. వ్యక్తిగత పనుల నిమిత్తం పెద్దవంగరకు వెళ్ళి, తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఈక్రమంలో గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న అశోక్ లీలాండ్ వాహనం ఢీకొట్టింది. దీంతో తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే గమనించి, ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య శోభ, కుమారుడు సాంబిలు ఉన్నారు. 8 ఏళ్ల క్రితం అతని పెద్ద కుమారుడు సంపత్ సైతం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.

ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం ఇవ్వాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి పొలాలు మునిగి కొట్టుకుపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలని బానోత్ సీతారాంనాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాబాద్ లోని 16వ వార్డు ఎటిగడ్డతండా రైతుల పొలాలు గత వారం రోజు లుగా కురిసిన భారీ వర్షానికి మున్నేరు వాగు(ఎరు)ఉప్పొంగి ఏటీగడ్డ తండా రైతుల పొలాలు ముని గాయని వరద కొట్టుకు పోయాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయశాఖ ద్వారా సర్వే చేయించి పరిహారం అందేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో బానోత్ సిజ్జిరాం, వీరన్న, గణ్య, దయాకర్, దస్రు,కిమ్య, రాము,మంజి, తండా వాసులు పాల్గొన్నారు..

వీర నారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి..













నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు చాకలి ఐలమ్మ గురించి మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తి దాయకమన్నారు. అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసాహసాలను గుర్తుచేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, మంజూరైన ధోబి ఘాట్ పనులు వెంటనే పూర్తి చేయాలని, సంఘం నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, గోపాల్ మాచర్ల ఉప్పలయ్య శ్రీనివాస్, పాక వెంకన్న, లక్ష్మీనారాయణ, డి.వెంకన్నలు పాల్గొన్నారు.

మహబూబాబాద్:

చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లోని హాల్‌లో వారికి టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీనివాస్ ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, టీఎన్‌ఎన్‌జీవో కోశాధికారి మైస రోహిత్ కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ మున్సిపాలిటీలో..

మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, డీఈ ఉపేందర్, మేనేజర్ శ్రీధర్, టీపీవో సాయిరాం జాటోత్ రంగ్యా మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మరిపెడ:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘము మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి గుండగని మధు సూదన్ మాట్లాడుతూ నైజాం సర్కార్ అండతో రెచ్చిపోయిన భూస్వాములు, దొరలు, దేశ్ ముఖ్‌లు, రాజకర్ల, పటేల్, పట్వారీల, పెత్తనాన్ని, దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించి. పోరాడిన యోధురాలు ఐలమ్మ అన్నారు. నైజాం వారసులైన నేటి మతోన్మాదులకు వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో చాకలి ఐలమ్మ పోరాట వారసత్వాన్ని కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బానోత్ అశోక్ ,పెద్దపులి బాసు భార్మావత్ వీరన్న, దుబాకు దాసు, అజ్మీరా శ్రీను, భార్మావత్ చక్రూ, మైనార్టి సంఘ నాయకులు షైక్ షరీఫ్, రైతు సంఘం మండల నాయకులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి, యువజన సంఘం నాయకులు బయ్య సురేష్, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్:

నిజాం రాజుల చేతిలో కీలుబొమ్మలుగా మారి ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న దేశముఖ్‌లను మట్టికరిపించిన వీరవనిత చిట్యాల ఐలమ్మ ఆశయాలను పునికి పుచ్చుకొని ప్రతి ఒక్కరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం)తొర్రూరు మండల కార్యదర్శి ఎండి.యాకూబ్ పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూరు సీపీఐ(ఎం)పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జితేందర్‌రెడ్డి, మర్క సాంబయ్య, నిమ్మల సోమన్న, సంతు, మాజీ కమ్యూనిస్టు నాయకులు వల్లపు నారాయణ, గులగట్టు దాసు, ఐద్వా నాయకులు బొల్లం మమత, పొడగంటి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో..

గార్ల:

తెలంగాణ పేరును చరిత్ర పుటల్లో శిలాక్షరాలుగా మార్చిన వీరతెలంగాణ సాయుధ సమరానికి ధృవతారగా నిలిచిన మహిళ వీర నారి చాకలి ఐలమ్మ అని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, కందునూరి కవితలు అన్నారు. వర్ధంతి స్థానిక మంగపతిరావు భవనంలో మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళలు, పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కందునూరి.కవిత, భాగం లోకేశ్వర్‌రావువు ,ప్రవీణ్, భిక్షం, కోటయ్య, రాంబాబు, సాయి తదితరులు ఉన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

గార్ల:

భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం భూస్వాములను ఎదురించిన తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని సీపీఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని మండల కేంద్రంలోని నల్లమల గిరిప్రసాద్ భవనంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పోతుల నరసింహరావు, అన్నం శ్రీనివాస్‌రావు, డి.జనార్ధన్, రమేష్, పిచ్చయ్య, పద్మ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రజాక సంఘం అధ్యక్షుడు కొలిపాక నారాయణ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పాయని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎంపీటీసీ పెండ్లి రజిత శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వేతమల్ల చంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్న, పీఏసీఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్, సీపీఐ(ఎం) నాయకుడు కావటి నరసయ్య, సంఘం అధ్యక్షుడు సింగారపు రమేష్, పైండ్ల సోమేశ్వర్, శాగంటి సురేష్, బండి సంతోష్, సట్ల సోమయ్య ఓరుగంటి రాములు, వీరమల్లు, సత్తయ్య, యాకయ్య, నరసయ్యకిష్టయ్య, రామస్వామి సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలో భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన బాధితులకు మంగళవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. రూరల్ డెవలప్ మెంట్ సోషల్ సర్వీసెస్ (ఆర్‌డిఎస్ఎస్), రైతు స్వరాజ్య వేదిక (ఆర్ఎస్‌వీ)సహకారంతో మండలంలోని కొత్తపేట, సత్యనారాయణపురం, బయ్యారం, గౌరారం, కోడిపుంజులతండాలలో ఇండ్లు కూలిపోయిన 12 కుటుంబాల బాధితులను పరామర్శించి కుటుంబానికి 10 కేజీల బియ్యం, కేజీ పప్పు, కేజీ వంటనూనె, కేజీ ఉల్లిగడ్డలు, చింతపండు, దుప్పట్లు, చీరలు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మాజీ సొసైటీ చైర్మెన్ రామగిరి భిక్షం, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు, పార్టీ మైదాన మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, నాయకులు నేతకాని రాకేశ్, కొదుమూరి నాగేశ్వరరావు, కోనూరి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



యుద్ధ ప్రాతిపాదికన విద్యుత్ మరమ్మత్తులు చేపట్టాలి: ఎస్ఈ నరేష్

నవతెలంగాణ-గార్ల:



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాకాల ఏటి పరిసర ప్రాంతాలలో మరమ్మత్తులకు గురైన విద్యుత్ పనులను యుద్ధప్రాతిపాదికన పూర్తి చేసి వ్యవసాయానికి విద్యుత్‌ను అం దించాలని ఎస్ఈ నరేష్ ఆదేశించారు. వర్షాలకు మండల పరిధిలో పాకాల ఏటి పరివాహక ప్రాంతంలో మరమ్మత్తులకు గురైన విద్యుత్ స్తంభాలను ఎస్ఈ నరేష్ మండల అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. వర్షాలకు మండలం లో సుమారుగా 100 స్తంభాలు విరిగడం వల్ల విద్యుత్ అంతరాయం కలిగిందని, విద్యుత్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి విద్యుత్‌ను పునరుద్ధరించడం జరిగిందని, మున్నేరు పరిసర ప్రాంతాలలో మాత్రమే పరిస్థితులు అనుకూలించక వ్యవసాయ విద్యుత్‌కు అంతరాయం కలిగిందని విద్యుత్ ఎఈ మహేంద్ర బాబు తెలిపారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదు

హెచ్ఐవీపై అవగాహన


నవతెలంగాణ-తొర్రూర్



ఎయిడ్స్‌పై అపోహలు తొలగిపోవాలని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీఒక్కరూ ఎయిడ్స్ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. తగు జాగ్రత్తలు పాటించకపోతే హెచ్ఐవీ ఎవరికైనా సోకవచ్చునని, మన స్థితి మనకు తెలుసుకోవాలంటే స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులలోఉచితంగా హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. సలహాలు, సూచనలకు 1097 టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. మీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఎయిడ్స్‌పై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారంలో భాగంగానే ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ సిబ్బంది మానిటరింగ్ అధికారి రాయిశెట్టి యాకేందర్, అవుట్ రిచ్ వర్కర్‌లు మంగళపెల్లి బాలాజీ, బండారు పద్మ, వెలిశాల శ్రీనివాస్, హాచ్చమ్మ సాలేహ, ప్రసాద్, తారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం

నవతెలంగాణ-గూడూరు



పోషణ మాసం సంబరాలలో భాగంగా మంగ ళవారం సీతానాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్ వాడీ సెంటర్ల టీచర్లు, ఆయాలు సీతానగరం గ్రామ పంచాయతీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పోషణ మాసం సంబ రాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సూపర్‌వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషణ విలువలు గల ఆహారం తీసుకోవాలని, ఈసమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, ఈమాసంలో శ్రీమంతాలు, అన్నప్రాసన్న అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీతానగరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ వ రెడ్డిపల్లి, కొమ్ములవంచ, మోతి నాయక్ తండ, అవుసుల తండా, భూక్య దశ్రు తండా, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, పూలమ్మ, లక్ష్మి, కమల, రజిత లతో పాటు ఏఎన్ఎంలు రమ్య, ఈశ్వరమ్మ ఆశా వర్కర్లు రజిత, కవిత, పద్మలు పాల్గొన్నారు.

తల్లులకు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలి.

అంగన్‌వాడీ కేంద్రాలలో ఘనంగా పోషణ మాసం..

నవతెలంగాణ-మరిపెడ



గర్భిణీ మహిళలకు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని మరిపెడ సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మరిపెడ సెక్టార్‌లో మరిపెడ ఎస్సీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం పురస్కరించుకొని రెండో వారంలో భాగంగా పోషనాభి, పఠనాభి, అనిమియా మొదలగు వాటి గురించి ఐసీడీఎస్ మరిపెడ సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి వివరించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్‌లు అంగన్‌వాడీ టీచర్ ఏడేళ్లి సునీత, అంగన్‌వాడీ ప్రీ స్కూల్ పిల్లలు వారి పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

కుడ్యతండాలో..

మరిపెడ మండలం స్టేజితండా గ్రామపంచాయతీ పరిధిలో కుడియాతండాలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మహా ప్రోగ్రాంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, శిరీష మల్లికాంబ, కవిత, పద్మ, శ్రీలత భద్రమ్మ, సరిత మాజీ సర్పంచ్ దామెర్ల వీరన్న, వేప చేతుల శ్రీనివాస్, పటాన్ మార్బుల్, పంచాయతీ కార్యదర్శి రామోజీ , గర్భిణీలు బాలింతలు తల్లులు తదితరులు ఉన్నారు.

నిలుకుర్తి సెక్టార్‌లో..

నిలుకుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని సెక్టార్ మున్య తండాలో అంగన్‌శాడీ పోషణ మాసం మహా ప్రోగ్రాం మంగళవారం అంగన్‌శాడీ టీచర్ గంధసిరి కనుకమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతవాత్ తండ, నిలుకుర్తి -2 అంగన్‌వాడీటీచర్లు పి.సరిత, కవిత తదితరులు ఉన్నారు.

సీతారాంతండాలో నిత్యవసర సరుకులు పంపిణీ..

నవతెలంగాణ -మరిపెడ




మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని మున్నేరు వరద ప్రవాహం లో సర్వం కోల్పోయిన సీతారాం తండాలో మంగళవారం ఖమ్మం నగరానికి చెందిన శాంతి హాస్పిటల్ డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో బాధితులకు నిత్యావసరం వస్తువులు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, ఎస్ నవీన్ రెడ్డి, దుండీ వీరన్న, డాక్టర్ ప్రశాంతి, సతీష్, దీప్తి, ప్రీతి , స్వాతి, సంధ్య జ్యోతి, దేవి, డాక్టర్ పాషా, కార్తీక్, కొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా.. బెల్లం.. స్వాధీనం

నలుగురి అరెస్ట్.. ద్విచక్రవాహనాలు సీజ్.

నవతెలంగాణ-మహబూబాబాద్




మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్, కురవి గేటు, సలార్ తండా, బాబునాయక్ తండాలలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించి నల్ల బెల్లం సరఫరా చేస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని నాలుగు వాహనాలు సీజ్ చేసి బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చిరంజీవి తెలిపారు నెల్లూరు నుండి రైలు ద్వారా మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌కు బెల్లం పటికను తీసుకొని వచ్చి సారాయి తయారీకి చిన్న గూడూరు మండలం మంగోలి గూడెంతండా కేసముద్రం మండలం బడితండాల కు సరఫరా చేస్తున్నటువంటి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో లూనావత్ మహేందర్, మచ్చ వీరన్న, బానోత్ మోహన్, భూక్య చంటిలు ఉన్నారు. వీరి వద్ద ఐదు కింటాళ్ల బెల్లం, 20 కిలోల పటిక, 20 లీటర్ల సారాయి పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ ఎక్సైజ్ సిఐ సిహెచ్. నీరజ ఎస్సై ఆర్.కిరీటి, సిబ్బంది వెంకన్న, శేఖర్, మారినేని నరసింహారావు అచ్చ రాజు, ఇబ్రహీంలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి మాతృవియోగం

నాయకుల నివాళి..

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్:



తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ తల్లి సుంచు సోమక్క మంగళవారం మర ణించారు. హరిపిరాల గ్రామంలో సోమక్క పార్థీవ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజ కవర్గ నాయకులు పెదగాని సోమన్న గౌడ్, పట్టణ అధ్య క్షుడు సోమ రాజశేఖర్, కొమ్మనపల్లి మాజీ సర్పంచ్ పాడియా రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను పరమార్శించి ఓదార్చారు ఈకార్యక్రమంలో మేకల కుమార్, శ్రీనివాసరెడ్డి, తండా రవి వివిధ గ్రామాల పార్టీల నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

మరమ్మత్తులను సత్వరమే చేయించాలి

విద్యాసంస్థలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ



ఏటూరు నాగారంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలను ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈక్రమంలో భవనం పైకప్పులు కురవడం కళాశాల ఆవరణ అంతా చెట్లతో నిండి ఉండడం గమనించారు. సత్వరమే చెట్ల పొదలను తొలగించాలని లేనట్లయితే విద్యార్థులకు ప్రమాదకరమని పిఓ ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు. అనంతరం తరగతి గదులను విద్యార్థుల భోజనశాలను పరిశీలించారు. భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, విద్యా బోధన సక్రమంగా ఉండాలని తరగతి గదులు కురిచే ప్రాంతంలో మరమ్మత్తులు చేయించాలని ప్రిన్సిపాల్ కు తెలిపారు. అనంతరం జిసిసి డివిజన్ కార్యాలయంతో పాటు కొన్ని డిఆర్ డిపోలను పరిశీలించారు. జిసిసి కార్యాలయంలో కొన్ని వాహనాలు మూలకు పడి ఉండడంతో వాటిని మరమ్మత్తులు చేపించి అవసరాలకు వినియోగించుకోవాలని జిసిసి జనరల్ మేనేజర్ దేవుని ఆదేశించారు. ఈతనిఖీల్లో ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం స్టాటిస్టికల్ అధికారి రాజ్‌కుమార్ గురుకులం రీజనల్ కోఆర్డినేటర్ హరి సింగ్, ఎటిడిఓ దేశి రామ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌గా బీవీఆర్ ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-వాజేడు:



వాజేడు మండల నూతన తహసీల్దార్ గా బివిఆర్ ప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ములుగు కలెక్టరేట్ నుండి బదిలీపై వచ్చారు.వాజేడు లో విధులు నిర్వహించిన శ్రీనివాస్ బదిలీలలో భాగంగా ములుగు కలెక్టరెట్ కి వెళ్లారు.నూతన, బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌లకు రెవెన్యూ సిబ్బంది సన్మానించారు. ఈకార్యక్రమం డిప్యూటీ తహసీల్దార్ రాహుల్ చంద్ర వర్మ ఆర్ఐ కుమారస్వామి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

మృతుడి కటుంబానికి ఆర్థికసాయం అందజేత..

పాలడుగు వెంకటకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కడార్ల వెంకటేశ్వర్లు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో ఇటీవల మృతి చెందిన కడార్ల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ బృందం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు తోడుగా ఉంటుందని వెంకటేశ్వర్లు లేని లోటు కాంగ్రెస్ పార్టీకి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అనంతరం మతుని కుటుంబానికి రూ.11వేల నగదు తోపాటు 25 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, దేపాక కష్ణ, గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు పంగ శ్రీను, యనమద్దిని శ్రీనివాస్, పోరిక శాంత తదితర నాయకులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికైనందుకు వనదేవతలకు మొక్కలు

నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికైనందుకు, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ తో కలిసి మంగళవారం మేడారం వనదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆలయ సాంప్రదాయాల ప్రకారం పూజారులు, ఎండోమెంట్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు లకు పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. . ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్ధిల్లి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, నాయకులు సల్లూరి లక్ష్మణ్, నాగేంద్ర కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇన్‌ఛార్జ్ బడే నాగజ్యోతి బాధిత కుటుంబాలకు పరామర్శ.. ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి

అధిక వర్షాలకు నష్టపోయిన రైతులు, పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇన్‌ఛార్జ్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కాటాపూర్ లో ఇటీవల కురిసిన తుఫాను కారణంగా ఇల్లు కూలిన నిరుపేద ముస్లిం కుటుంబమైన అక్బర్ కుటుంబాన్ని, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గండు సీతమ్మ అను రెండు కుటుంబాలను పరామర్శించి, ఓదార్చి వారికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా సుమారు లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, వరి, మొక్కజొన్న, పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఎన్నికల హామీల ప్రకారం, ఇండ్లు కూలిన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఇందారపు లాలయ్య, మాజీ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్, మాజీ జడ్పీటీసీ రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గండు భిక్షపతి, గ్రామ కమిటీ అధ్యక్షులు రంగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎట్టి జగదీష్, నాయకులు కోట సురేష్, సాయిరి లక్ష్మీనర్సు, మూతి రామారావు, ఇర్ప విజయ, అర్రెం కృష్ణ, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ బందెల తిరుపతి, బందుల సారయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి



సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా





నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో గుండెబోయిన రవి గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వాములకు, పెత్తందారులకు, నాటి నైజం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి కులంలో పుట్టి పోరాటం చేసిన మహా యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. సమసమాజ స్థాపన కోసం చివరి వరకు పోరాడిన ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని రాబోవు కాలంలో సామాజిక, ఆర్థిక అంతరాలు లేని సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు, ఈకార్యక్రమంలో సాంబరాజు పద్మ పార్టీ మండల మండల కమిటీ సభ్యులు కోర్ర రాజు, రత్నం ప్రవీణ్, జన్ను దేవేందర్, కదిరి వీరస్వామి, కుమారు, రాజు తదితరులు పాల్గొన్నారు.

వాజేడు :

తెలంగాణ భూస్వాములు, పటేల్, పట్వారీలకు ధీటుగా నిలబడి ఆత్మగౌరవ పోరాట రణ నినాదాన్ని వినిపించి దుర్భర జీవితాలకు చరమగీతం పాడేందుకు నడుం బిగించి భూస్వాముల ఆగడాలను తిప్పి కొట్టేందుకు భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో మండలంలోని రజకులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపర్తి రాఘవులు, కల్లూరి సతీష్, భువనగిరి సాయి, వేములవాడ ప్రసాద్, వేములవాడ నాగరాజు, రజక నాయకులు, రజకులు పాల్గొన్నారు.

తాడ్వాయి:

మండలంలోని కాటాపూర్ క్రాస్, స్తూపం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం వీర వనిత చాకలి ఐలమ్మ 39 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సమ్మక్క, మండల కార్యదర్శి శ్రీనివాస్, కేజీకి ఎ ములుగు జిల్లా అధ్యక్షులు పులి చిన నరసయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు పులి పెద్ద నరసయ్య గౌడ్, మేడిశెట్టి నరసింహయ్య, కూచన సురేష్, సరిత, కాట నర్సింగరావు, శంకర్, సాంబయ్య, సురేష్, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, బందెల వెంకన్న, తిరుపతి, పర్వతాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టడం కోసమే మెడికల్ క్యాంపులు

వైద్యాశాఖాధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ- ములుగు



గత ఎనిమిది ఎనిమిది రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా మెడికల్ క్యాంపులు, సీజనల్ వ్యాధులను అరికట్టడంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్నదని జిల్లా వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ అల్లెం ఆలయ్య తెలిపారు. అందులో భాగంగా మంగళవారం వెంకటాపూర్ మండలంలో, పాపయ్యపల్లి గ్రామంలో, మెడికల్ ఆఫీసర్ డాక్టర్. శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .అప్పయ్య సందర్శించారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంఘమిత్ర ,ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జంపన్న వాగు వద్ద చెత్త తొలగింపు

నవతెలంగాణ -తాడ్వాయి



తుఫాను కారణంగా విస్తారంగా కురిసిన వర్షాలకు మండలంలోని నార్లాపూర్ చింతల్ క్రాస్ వద్ద జంపన్న వాగు పొంగి పొర్లిన విషయం విధితమే. జంపన్న వాగులో చెత్త చెదారం, చెట్లు కొట్టుకొని వచ్చి లో లెవెల్ బ్రిడ్జికి అడ్డంగా ప్రమాదకరంగా మారాయి. దీంతో నీరు ప్రవాహానికి ఆటంకంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అధికారులు స్పందించి ఎంపీఓ శ్రీధర్ రావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్‌తో కలిసి జేసీబీ సాయంతో మంగళవారం చెత్త కొట్టుకుని వచ్చిన చెట్లను తొలగించారు. దీంతో నీరు ప్రవాహ వేగం సాఫీగా జరిగి రాకపోకలు సాఫీగా జరిగే అవకాశం ఉంది. ఈకార్యక్రమంతో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

ఎన్విబిడిసి ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్...

నవతెలంగాణ- చెన్నారావుపేట

ప్రజలు తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని వ్యాధులు పెరగటానికి ప్రధాన కారణం అని ఎన్విబిడిసి ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ అన్నారు. మంగళ వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అక్కల్ చెడ గ్రామంలో ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ గోపాల్ రావు తో కలసి గహ సందర్శన చేసి జ్వర పిడితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇతర శాఖల అధికారులు, గ్రామంలోని యువజన సంఘాలు, మహిళా సంఘాలతో సమన్వయం చేసుకొని ప్రధాన సమస్య అయిన శానిటేషన్ పనులను చేపట్టాలని సూచించారు. ప్రజలు కూడా ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను నిర్లక్షం చేయవద్దని సూచించారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సరోజ, సి హెచ్ ఓ భద్రయ్య, హెల్త్ సూపర్ వైజర్లు రామేల్, కీర్య, వైద్య సిబ్బంది శివాజీ, సురేందర్, వెంకట్ రెడ్డి, లింగమూర్తి, సారియా, ఏఎన్ఎం రాణి, పంచాయతీ కార్యదర్శి చేరాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యుత్ మీటర్లు అమర్చు కుంటున్న ఎస్సీ, ఎస్టీలు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని కరెంటు మీటర్లు లేని ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్‌శాఖ రూ.938కే విద్యుత్ కనెక్షన్ ఇస్తున్న నేపథ్యంలో ప్రతీ ఇంటికి విద్యుత్ మీటర్లు అమర్చుకుంటున్నారు. పర్వతగిరి మండలం లోని వడ్లకొండలో మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య, వడ్లకొండ అసిస్టెంట్ లైన్మెన్ భూక్య రవీందర్ తో 948 రూపాయలు కట్టి నూతనంగా విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ ల కోసం ఈ అవకాశం కల్పించిందని విద్యుత్ మీటర్లు లేని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వడ్లకొండ దళితులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు భోగి సురేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లెనిన్ నగర్ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు భోగి సురేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ లెనిన్ నగర్ కాలనీలో మంగళవారం కరెంటు మీటర్లు లేని కుటుంబాలకు ప్రభుత్వం రూ. 920 లకే మీటర్లు ఇస్తున్న కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి దరఖాస్తులు తీసుకున్నారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గహజ్యోతి పథకం ద్వారా ఉచితంగా 200యూనిట్స్ కరెంటును కాలనీ వాసులు పొందాలంటే ప్రజలందరూ కరెంటు మీటర్లు పెట్టుకోవా లన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ సంపత్, లైన్ మాన్ రఘు, స్థానిక నాయకులు ప్రవీణ్, భీమారం యాదగిరి, సురపు విజయ్, పున్నం సుమన్, దేవేందర్, గోపాల్, యాకయ్య రుద్రాచారి, సంపత్, అశోక్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కరించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శంకరయ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా శరత్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, నూతన భవనాలు నిర్మించాలని, మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. వార్డెన్లు, వర్కర్లు సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.



అంధకారంలో కొయ్యూర్

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామంలో విధి ద్వీపాలు వెలగపో వడంతో ఊరంతా అందకారంగా మారింది. గత నెల రోజులుగా విధి ద్వీపాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురివుతున్నారు.వర్షాకాలం కావడంతో రాత్రివేళల్లో విష జంతువులతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుంధోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.అవసరాల కోసం బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు.కాటారం మంథని ప్రధాన రహదారిపై కొయ్యూర్ సెంటర్ కావడంతో రాత్రివేళల్లో చేమంచికటి ఉండడంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. విద్యుద్ధీపాలు వెలగించాలని పంచాయతీ అధికారులు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల పరిషత్ అధికారులు పట్టించుకోని విధి ద్వీపాలు వెలగించాలని కోరుతున్నారు.

శ్రీధరాచార్యకు గురుబ్రహ్మ జాతీయ పురస్కారం

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని మసుమ్ అలీ ప్రభుత్వ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ ఠంయ్యాల శ్రీధరాచార్య గురుబ్రహ్మ జాతీయస్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంల

శో మంగళవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో సినీ నటుడు సుమన్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే ముఠా గోపాల్, తదితరుల చేతుల మీదుగా శ్రీధరాచా ర్య అవార్డు అందుకున్నారు. నగరంలోని పాపయ్యపేట చమన్ ప్రాంతానికి చెందిన శ్రీధరాచార్య ఉపాధ్యాయునిగా, వ్యాఖ్యాతగా, గాయకునిగా, సామాజిక సేవకునిగా గతంలో అనేక అవార్డులు పొందారు. కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, తిరుపతి ద్రొనై, వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస రాజు, కాచే కష్ణారావు, నిరటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా మారిన ప్రభుత్వ పాఠశాలలు

పాలకులు పట్టించుకోరు - అధికారులు కనికరించరు

స్కావెంజర్లు లేకపోవడంతో ఇబ్బందులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



సర్కారు పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారాయి. పాఠశాలలలో తిష్ట వేసిన సమస్యలతో విద్యార్థులు ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. సరైన టాయిలెట్స్ లేక ఉన్న వాటిని శుభ్రం చేసే స్కావెంజర్లు లేక విద్యార్థి నిలు మహిళా ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. ప్రభుత్వ పా ఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామని పాలకులు చెబు తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితులు లేవు. ఇటు పాలకులు పట్టించుకోక అటు అధికారులు కనికరించక భావి భారత పౌరులను తయారు చేసే పాఠశా లలు సమస్యలకు నిలయంగా మారాయి.

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధి ఎస్సార్‌నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చిన్నపాటి వర్షానికి చెరువుల మారుతుంది. గత 15 సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కనిపిస్తుందని పాలకులకు, అధికారులకు ఎన్ని సార్లు విన్నమించిన సమస్యను పరిష్కరించలేదని ఉపాధ్యాయులు పేర్కొంటు న్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణలోకి వర్షపు నీరు రా వడం వల్ల మూడు రోజులపాటు పాఠశాలకు సెలవు ప్రకటించారు. వర్షపు నీరు నిలువ ఉండడం వల్ల పాఠశాల ఆవరణము పిచ్చి చెట్లు గడ్డి మొలసి అందులో నుండి వస్తున్న విషపురుగులు, దోమల వలన ఇబ్బందులు పడుతు న్నట్లు విద్యార్థులు తెలిపారు. 3వ డివిజన్ పరిధి కొత్తపేటలోని ప్రాథమి కోన్నత పరిస్థితి మరి అధ్వానంగా తయారైంది. కొత్తపేటలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాఠశాలలోకి వర్షపు నీరు చేరి పాఠశాల మొత్తం బురద మ యంగా మారింది. విద్యార్థులు పాఠశాలకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. గత కెసిఆర్ ప్రభుత్వం హాయంలో చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా మౌలిక వసతుల కల్పనకు పాఠశాలకు నిధులు వచ్చిన ప్పటికీ గుత్తేదారు నాసిరకంగా పనులు చేయడం వల్ల పాఠశాల కిటికీలు, బాత్రూం డోర్స్ ఊడిపోతున్న పరిస్థితి కనిపిస్తుంది. పాఠశాల చుట్టుపక్కల వారు వర్షపు నీటిని పాఠశాలలోకి పంపించడంతోపాటు తమ ఇండ్లలోని చెత్తను పాఠశాల ఆవరణలోనే వేస్తుండడంతో వస్తున్న దుర్వాసన వల్ల విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు.

అదేవిధంగా పైడిపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మొత్తం సుమారు 200 మంది విద్యనభ్యసిస్తున్నారు. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో గత ప్రభుత్వం అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. అయితే అట్టి పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇప్పటివరకు నిర్మాణ పనులు పూర్తి చేయలేదు. అదేవిధంగా కొత్త టాయిలెట్స్ నిర్మాణ పనులుమధ్యలోనే ఆగిపోయాయి. సరిపడ టాయిలెట్స్ లేక విద్యార్థినీలు మహిళా ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంది.

పాఠశాలకు రావాలంటే భయమేస్తుంది : సోహెల్, 5వ తరగతి, ఎస్సార్ నగర్

పాఠశాల గ్రౌండ్ లో వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల గడ్డి పెరిగి దోమలు వస్తున్నాయి. దీనివల్ల పాఠశాలకు రావాలంటే భయమేస్తుంది. పాఠశాల నంబరం పోయించి నీరు నిల్వ ఉండకుండా చూడాలి.

చెత్తకుప్పలా మారుతుంది : దిలీప్ నాయక్, పాఠశాల హెచ్ఎం, కొత్తపేట.

పాఠశాలకు రెండు రోజులు సెలవులు వస్తే చాలు చుట్టుప్రక్కల వారు తమ ఇండ్లలోని చెత్తను, వ్యర్థ పదార్థాలను పాఠశాల ఆవరణలో పోస్తారు. దాని ద్వారా దుర్వాసన వస్తుంది. శుభ్రం చేయడానికి స్కావెంజర్ కూడా లేడు. పాఠశాల డౌన్ లో ఉండడం వల్ల వర్షపు నీరు చేరి బురదగా మారుతుంది. మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కేటాయించిన నిధుల ద్వారా చేపట్టిన పనులు నాసిరకంగా ఉన్నాయి. ఇప్పటికైనా గ్రామంలోని పెద్దలు యువకులు పాఠశాల అభివద్ధికి ముందుకు రావాలి.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ లక్ష్యం

జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్

నవతెలంగాణ-గణపురం



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడమే పిఆర్టియు సంఘం లక్ష్యమని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బిల్లా రఘు నాథరెడ్డి అధ్యక్షతన పీఆర్‌టీయూ మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం మండల శాఖ గత మూడు సంవత్సరాలు గా చే పట్టిన కార్యక్రమాలు, మండల, జిల్లాశాఖకు చేసిన ప్రాతినిధ్యాలు అన్ని మం డలశాఖ ప్రధాన కార్యదర్శి యుగేందర్ నివేదికను ప్రేవేశ పెట్టారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయులు అందరూ నివేదికన ఆమోదిం చారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సం క్షేమం కోసం ఏర్పాటైన ఏకైక సంఘం పీఆర్టీఈయూ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి దసరా లోపు మూడు పెండింగ్ డీఏలు సాధించే దిశగా రాష్ట్ర సంఘం ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో హామీ ప్రకారం సీపీఎస్‌ను రద్దు చేయించి పాత పెన్షన్ విధానం అమలుకు పాటుపడతామని అన్నారు. మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న పిజిటి టీజీటీలందరికీ 317 ను వర్తింపచేయాలని, 14 నెల క్రితం విడుదలైన బదిలీల షెడ్యూల్ను తిరిగి పున ప్రారంభించి తక్షణమే బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశాడు. కేజీబీవీలో పని చేస్తున్న సిఆర్టిలందరికి తక్షణమే మిని మం టైం స్కేల్ వర్తింపజేస్తూ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షునిగా బిల్లా రఘునాథరెడ్డి

పిఆర్టియు గణపురం మండల అధ్యక్షునిగా బిల్లా రఘునాథరెడ్డిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సుతారి యుగంధర్ , మండల అసోసియేట్ అధ్యక్షులుగా ఆజ్మీర చందు, మండల మహిళ ఉపాధ్యక్షు రాలుగా స్రవంతి, మహిళా కార్యదర్శిగా విజయలక్ష్మి, కార్యదర్శిగా శేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల పరిశీలకులు హరిప్రసాద్ మరియు తిరుపతి రెడ్డిలు ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు వారి కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఈ కార్యవర్గం చే ఇటీవల పదోన్నతులలో మండలానికి విచ్చేసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు మండలంలో గత కార్యవర్గంలో పనిచేసిన బాధ్యులందరినీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దూలం కుమారస్వామి,గెజిటెడ్ హెడ్ మాస్టర్లు అశోక్,సతీష్ లు, జిల్లా కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ సుమన్ పాశం బాబు,పద్మ రేఖ, బిల్లా విజయ, రాజేందర్, కేజీబీవీ చంద్రకళ సుభాషిని ఎస్ జ్యోతి మోడల్ స్కూల్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను వెంటనే పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మండలంలోని కోడ్తి మాట్ తండ గ్రామంలో అధిక వర్షాల ప్రభావంతో నష్టపోయిన మొక్కజొన్న , జాలు పడి ఎండిపోయిన పత్తి, మిరప పంటలను స్థానిక రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు మాట్లాడుతూ.. ఖానాపురం మండలంలోని 20 గ్రామపంచాయతీల పరిధిలో గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలకు 80శాతం పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ అధికారులతో తక్షణమే సర్వే చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలతో పంటచేలలో నీరు నిలిచి జాలు పడి పంటలు ఎండిపోతుంటే అధికారులు కన్నెత్తి చూసిన దాఖలు లేవని మండి పడ్డారు. అధిక వర్షాలతో మండలంలోని రైతులు నిండా మునిగిన ప్రభుత్వం పట్టించుకోకుండా ఉండటంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గిరిజన తండాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా కలిగిన రైతులకు తక్షణమే "రైతు భరోసా" అందించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.30,000 చొప్పున నష్టపరహారాన్ని అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుగులోతు బాలు నాయక్, పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మౌలానా, గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు సుమన్, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్, యూత్ అధ్యక్షుడు నరేష్, పార్టీ నాయకులు బన్సీలాల్, నర్సింహ, యాకుబ్, శ్రీను,చంద్రు,చూతీయా లతో పాటు పాల్గొన్నారు.

మోసపూరిత ఆటలకు ఆకర్షితులు కావొద్దు

టాస్క్ ఫోర్స్ ఏసీపీ మదుసుదన్

నవతెలంగాణ-వరంగల్

మోసపూరిత ఆటలకు ఆకర్షితులు కావొద్దని టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ అన్నారు. సట్టా, మట్కా నిర్వహకుడిపై, మిల్స్ కాలనీ పోలిస్ స్టేషన్ పరిధిలో 09 సెప్టెంబర్ 2024న రాత్రి, టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసుల ఉమ్మడి దాడులు చేసి నగదు రూ. 4 వేలు, ఒక స్మార్ట్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ తెలిపిన వివ రాల నిందితుడు గుజారీ కిరణ్ సట్టా, మట్కా నేరస్తుడు, ఉరుసు బొడారాయి ఏరియాలోని అతని ఇంటి వద్ద, కరీమాబాద్, వరంగల్ లో అక్రమంగా సట్టా, మట్కా నిర్వహిస్తున్నాడు. నమ్మ దగిన సమాచారం మేరకు, టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వ హించారు.

అక్కడ గుజ్జరి కిరణ్ అనే నిందితుడు సట్టా, మట్కాను నిర్వహిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. అమా యకులైన దినసరి కూలీలు, ఆటో డ్రైవర్‌లు, చిరు వ్యాపారాలు చేసుకునే వారి వద్ద సట్టా, మట్కాలతో డబ్బులు తీసుకుని మట్కా కమిషన్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇదే క్రమంలో అతను పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడిని మిల్స్ కాలనీ పోలీస్‌లకు అప్ప గించామని, సట్టా,మ ట్కా, ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్, జూదం, పేకాట తదితర వాటి ద్వారా ఎవరూ మోసపోవద్దని ఏసీపీ అన్నారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీధర్, మిల్స్ కాలనీ పోలీసులు పాల్గొన్నారు.

పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో పూజలు

నవతెలంగాణ -నర్సంపేట

పట్టణ పద్మశాలి సేవా సంఘం గణపతి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతు న్నాయి. మంగళవారం లక్ష్మీ గణపతి రుద్ర హెూమాన్ని నిర్వహించారు. వేద పండితులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణానికి చెందిన 150 మంది దంపతులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదానాన్ని నిర్వహించారు. పూజలో పాల్గొన్న దంపతులకు లక్కీ డ్రా ద్వారా ఐదుగురిని ఎంపిక చేసి వెండి కుంకుమ భరిణిలను అందజేశారు. ఈ సందర్భంగా గణపతి లడ్డును వేలం ద్వారా పరికిపండ్ల ఏకాంబరం రూ. 30,116తో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రుద్ర ఓం ప్రకాష్, కామని రవీందర్ రాజేందర్, పర్శ శ్రీధర్, కోదాటి గోపాలకష్ణ, బాల్నే జగన్, ఎంగలి బిక్షపతి, కోడూరు రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతికి దీపారాధన

నవతెలంగాణ - పర్వతగిరి

వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద గ్రామం లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహాగణపతికి దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యువ జన సంఘం బాధ్యులు జోగుల సంపత్,తాండ్ర రాజశేఖర్, మైదం వెంకటేష్, మంద శ్రీకాంత్,పొన్నాల నాగరాజు, తూళ్ళ శ్రావణ్, సంతు, చిన్నపెళ్లి శ్రీకాంత్, జోగుల సాయి కుమార్,అరవింద్,శేషి,తాండ్ర రాకేష్ యువకులు పాల్గొన్నారు.

తిరుపతికి బయలుదేరిన సేవికలు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని కల్లెడ గుడి - మన గుడి శ్రీ ప్రసన్న కొలను వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మెన్ సూరినేని ఆజయ్ ఆధ్వర్యంలో 12 మంది సేవికలను తిరుపతి వేంకటేశ్వర స్వామి సేవకు పంపిస్తున్నట్లు తెలిపారు. నెక్కొండ మండల కేంద్రంలో మంగళవారం రైల్వే స్టేషన్ నుండి కష్ణా ఎక్స్ ప్రెస్‌కు తిరుపతికి బయలు దేరారు. తిరుపతికి బయలు దేరిన వారిలో వేమునూరి కావ్య,పేరాల రజిత,వడ్లకొండ శ్రీమతి, వడ్లకొండ భాగ్యలక్ష్మి,శ్రీరాముల మాధవి, కారుపోతుల శోభ, దొమ్మటి విశాలాక్షి, చిరుత సంధ్య, అదొండ సునీత, పెద్దపెల్లి మంజుల, అరిపినేని శ్రీదేవి,పెండ్యాల స్వప్న తదితరులు ఉన్నారు.

వర్తక సంఘానికి 25కేజీల లడ్డు అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ వారు 25 కేజీల లడ్డును బహు కరించారు. మంగళవారం సీఎంఆర్ షాపింగ్ మాల్ స్టోర్ మేనేజర్ వెంకటరమణ 25కేజీల లడ్డును కాశిబుగ్గ వర్తక సంఘం ప్రతినిధులకు అందించారు. ఈ సం దర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవ నిర్వాహకులు 25 కేజీల లడ్డును,60 కేజీల పులిహెూర ప్రసాదాన్ని ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాశిబుగ్గ వర్తక సంఘం అధ్యక్షుడు గుండేటి కష్ణమూర్తి ప్రతినిధులు గుండేటి నరేంద్ర కుమార్, వడిచర్ల సదానందం, గుల్లపల్లి రాజ్ కుమార్, ఓరుగంటి కొమురయ్య, మండల శ్రీరాములు, చక్రపాణి, మనోహర్, నగేష్, రాంప్రసాద్, కష్ణమూర్తి, నాగరాజు, క్రిష్ణ, శివకష్ణ, ఆనంద్, సురేష్, జగన్, శ్రీకాంత్, చందు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

స్థానిక లక్ష్మీనగర్ లో బాల వినాయక కమిటీనిర్వాహకులు ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం గణపతి పూజలో 108 రకాల ఇంటి వంటలు కలిసిన భారీ నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా అందించారు. ఈ కార్యక్రమంలో మండా శంకర్, గుమ్మడి వెంకటయ్య, బౌద్ధ సమ్మయ్య, నరిగే సమ్మయ్య ఆకుల రమేష్, అయిత లక్ష్మారెడ్డి, మండ సంపత్, ముంజల రవీందర్, ఊడుగుల శ్రీనివాస్, బంక సుదర్శన్, లక్ష్మీ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

మహదేవపూర్ గణపతి వద్ద మహా అన్నదానం

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని చౌకిదార్ చౌరస్తాలో నెలకొల్పిన వినాయకుని వద్ద మంగళవారం మహా అన్నదానం నిర్వహించారు. అన్నదాత ఠాకూర్ శంకర సింగ్ కళా బాయి దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, కడార్ల శంకర్, సాంబమూర్తి, సంపత్, ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటరమణ , సంతోష్, రవి చందర్, చక్రధర్ ,చింటు, కడార్ల నాగరాజు , అనిల్, కేదారి నాగరాజు, అన్నారం సూరారం అంబటిపల్లి గ్రామాల మండపాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని మండపల్లి నిర్వాహకులు దాతలు చేపట్టారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నిర్వాహకులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

ఎంసీపీఐయూ మండల కార్యదర్శి జన్ను రమేష్

నవతెలంగాణ - చెన్నారావుపేట

ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగతి విద్యానికేతన్ పాఠశాలలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశత్వానికి, విసునూరు దొర ఆగడాలకు ఎదురు తిరిగిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఆమెను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ దేవి, టీచర్లు శిరీష, గీత, కవిత, రాధిక , సృజన, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ - పర్వతగిరి

వరంగల్ జిల్లా వ్యాప్తంగా 9 నుండి ఉద్యమం లా చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మండల కేంద్రం లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివద్ధిని ప్రజలకు వివరించాలన్నారు.పార్టీ బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్త పని చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం వల్ల గత పది సంవత్సరాలుగా భారతదేశం సుభిక్షంగా ఎటువంటి అల్లర్లు లేకుండా కర్ఫ్యూలు, ఇబ్బందులు లేకుండా ఉండడం వల్ల నరేంద్ర మోడీ నాయకత్వం బలంగా ఉందన్నారు. ఇటీవల తెలం గాణలో ఏర్పడిన వరద బాధితుల కోసం కూడా కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించిందని ఇక్కడున్న ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి డబ్బాలు కొట్టుకోవడం కోసం ఆరాటపడుతున్నారని మహేందర్ రెడ్డి విమర్శించారు.

నవతెలంగాణ
వరంగల్-ములుగు
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

రజక సంఘం మండల అధ్యక్షుడు లింగమూర్తి

నవతెలంగాణ-పెద్దవంగర:



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని రజక సంఘం మండల అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి లింగమూర్తి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోపిడీ నుంచి విముక్తి కోసం పోరాడిన వీర వనితగా చాకలి ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు. నేటి తరం మహిళలు చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏదునూరి చిన్నన్న, సోమయ్య, యాకయ్య, ఎర్రన్న, బోనగిరి సోమయ్య, రాములమ్మ, యాదమ్మ, ఏదునూరి యాదమ్మ, పార్వతమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్



ఉద్యమ నారి చాకలి ఐలమ్మ

మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి

నవతెలంగాణ -మరిపెడ

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం చాకలి (చిట్యాల) ఐలమ్మ చేసిన పోరాటం ఎన్నో ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని, ఉద్యమ నారి చాకలి ఐలమ్మ అని మరిపెడ మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని మునిసిపల్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకట స్వామి, కౌన్సిలర్లు ఎడెల్లి పరశురాములు, బయ్య భిక్షం, మేనేజర్ సంపత్, వార్డ్ ఆఫీసర్ల అధ్యక్షులు గుర్రాల రాములు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుండెపుడిలో..

మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మికా సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి గుండగాని మధుసూదన్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యకాసా కమిటీ సభ్యులు బానోత్ అశోక్, పెద్దపులి బాసు, భార్మావత్ వీరన్నా, దుబాకు దాసు, అజ్మీరా శ్రీను, బర్మావత్ చక్రూ, మైనార్టీ సంఘ నాయకులు షైక్ షరీఫ్, రైతు సంఘం మండల నాయకులు అల్లీ శ్రీనివాస్ రెడ్డి, డీవైఎఫ్ఐ నాయకులు బయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి నాయకుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-గూడూరు



మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పూనెం వీరస్వామి ఇటీవల గుండెపోటుతో మృతి చందగా వారి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రూ.9వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్ మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, బత్తుల రామన్న, భూపతి శ్రీను, బొల్లి సారయ్య, దొణికెల రమేష్, మహ్మద్ అలీ, గడ్డం హరికృష్ణ, పూనెం సూరయ్య, పూనెం పెద్ద వీరస్వామి, పూనెం చిన్న వీరస్వామి, లింగయ్య తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉల్లేపల్లిలో బాధితులకు అన్నదానం..

నవతెలంగాణ -మరిపెడ



ఆకేరు ముంపునకు గురైన మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామానికి దాతలు అన్ని విధాలా చేయూతనందిస్తున్నారు. బాధితులకు ఆసరాగా నిలేందుకు పదుల సంఖ్యలో స్వచ్ఛంద స్వంస్థలు, ట్రస్టులు ముందుకొచ్చి నిత్యవసరాలు, కాస్మో టిక్స్ అన్నదానాలు నిర్వహిస్తూ మేమున్నామంటూ సేవలందిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం కేకే బ్రదర్స్, నన్నేసాబ్ ట్రస్ట్ వారు ఖలీల్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ముంపునకు గురైన 120 కుటుంబాలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్, ఖాదర్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రైవేటు ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-ములుగు

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్సీ) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు అధ్యక్షతన మంగళవారం ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకొని నిస్వార్ధంగా విద్యార్థుల భవిష్యత్తుకు భోధన చేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల గౌరవ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి గౌరవ అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ముఖ్యఅతిథిగా స్థానిక ఎంఈఓ సామల శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యంగా భావించి చాలీచాలని జీతాలతో ప్రైవేటు ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకొని విద్యారంగంలో విద్యార్థులను ఉన్న తులుగా తీర్చిదిద్దుతూ వారి శ్రేయస్సు కోసం పాటు పడుతున్న ప్రైవేటు ఉపాధ్యాయులు అభినం దనీయులన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఎంతో ఉద్వేగపూరిత వాతావరణంలో గౌరవ సన్మానం తీసుకున్న ఉపాధ్యాయులు వారి యొక్క అనుభవాలను పంచుకున్నారు. సముద్రాల మధుసూదనాచారి, భూక్య సమ్మయ్య, లావుడియా రాజు, గొట్టే రమేష్, ముప్పు పూర్ణిందర్, గడ్డం సారంగపాణి, మాడూరి శ్రీనివాస్, దొంతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఇమ్రాన్ ఖాద్రి, బలుగూరి జనార్ధన్ తదితరులను ప్రశంసాపత్రం, జ్ఞాపిక, శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఈసీ సభ్యులు జి.సంజీవ, ములుగు పట్టణ అధ్యక్షులు కోడిపాక రవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వ్ బ్యాంకు క్విజ్ పోటీల్లో రూ.10 లక్షలు గెలుచుకునే అవకాశం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశం



నవతెలంగాణ-ములుగు

భారత రిజర్వ్ బ్యాంకు నిర్వహించే జాతీయ స్థాయి క్విజ్ పోటీలో పాల్గొని రూ.10 లక్షల వరకు బహుమతి పొందే అవకాశం ఉందని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం పేర్కొన్నారు. భారత రిజర్వ్ బ్యాంకు (ఆర్‌బీఐ) ఏర్పడి 90 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని డిగ్రీ చదివే విద్యార్థులకు కళాశాల నుండి జాతీయ స్థాయి వరకు నిర్వహించే క్విజ్ పోటీలకు సంబంధించి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఈ పోటీలో పాల్గొని ప్రథమ బహుమతిగా రూ.10 లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.8 లక్షలు, తృతీయ బహుమతిగా రూ.6 లక్షలు గెలుచుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో బ్యాంకింగ్ రంగం, భారత ఆర్థిక వ్యవస్థ సమకాలీన అంశాలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. . దీనికి ఎటువంటి ప్రవేశ రుసుము ఉండదని, కళాశాల నుండి అనేక మంది విద్యార్థులు ఈక్విజ్ లో పాల్గొనటానికి ఆసక్తిని చూపుతున్నారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ క్విజ్ పోటీల కన్వీనర్, కళాశాల కెరీర్ గైడెన్స్ కన్వీనర్ డి. రాధిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ క్విజ్ నాలుగు దశల్లో ఉంటుందని మొదటి దశలో ఆన్‌లైన్‌లో ఉంటుందన్నారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి రాష్ట్రస్థాయిలో, తర్వాత జోనల్ స్థాయిలో అనంతరం జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ క్విజ్ లో ఒక్కొక్క టీంలో ఇద్దరు చొప్పున పాల్గొన వచ్చన్నారు. ఒక కళాశాల నుండి ఎంత మంది విద్యార్థులైన పాల్గొనవచ్చు. కాని వీరి వయసు 25 సంవత్సరాలకు మించకూడదన్నారు. ఇందుకై సెప్టెంబర్ 17వ తేదీ లోపు www.rbi90quiz.in వెబ్ సైట్ లో ఆన్లైన్లో తమ వివరాలను నమోదు చేసుకోవలసి ఉంటుందన్నారు. వీరు సెప్టెంబర్ 19 నుండి 21 మధ్య ఆన్‌లైన్‌లో నిర్వహించే ఫేజులో పాల్గొనవలసి ఉంటుందన్నారు. ఈ క్విజ్ లో జనరల్ నాలెడ్జ్, చరిత్ర, కరెంట్ అఫైర్స్, భారత ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి అంశాలపై ప్రశ్నలు ఉంటాయన్నారు. ఈఅవగాహన సదస్సుకు కళాశాల అధ్యాపకులు డాక్టర్ బి.బాలయ్య, డాక్టర్ ఎస్.కవిత, డాక్టర్ సిహెచ్.భాస్కర్, డాక్టర్ నాగమణి, డాక్టర్ జె.సోమన్న, డాక్టర్ కె.సరిత, బి శిరీష, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఉదయ్, డాక్టర్ పి.విజిత, డాక్టర్ బి. జగదీష్, తేజులత, రమేష్, టి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేత

నవతెలంగాణ-ములుగు

పాఠశాలల వంట కార్మికుల సమస్యలపై మంగళవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసీ), రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్ మాట్లాడుతూ, వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని, దానికి వచ్చే దసరా పండుగ లోపు పరిష్కరించాలని, లేనిఎడల ధసరా సెలవుల తరువాత సమ్మె లోకి వెళ్ళవలసి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, ములుగు జిల్లా అధ్యక్షులు సామల రమ, ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, పోరెడ్డి ప్రమీల, ఫర్వీణ, జనగాం శోభ, సామ సమ్మక్క, సరోజన, సంగు పోశమ్మ, చీకుర్తి లక్ష్మి, ఆసరి లక్ష్మి, రాజకుమారి ,కమలక్క, రాధ, సలువాల స్వరూప, ఎఐటీయూసీ నాయకులు ముత్యాల రాజు, భవాని, నిర్మల, భాగ్య మణెమ్మ, నీలమ్మ, నిర్మల, లావణ్య, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జనగామలో అన్నదానం



నవతెలంగాణ-జనగామ

సమాజంలో ఆకలి కొన్న వారి ఆకలి బాదను తీర్చే అన్నప్రసాద వి తరణ చేసేవారు అదృష్టవంతులని లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ గవ ర్నర్ కన్నా పరశురాములు అన్నారు మంగళవారం మధ్యాహ్నం జన గామ పట్టణంలోని హర్ష నగర్ కాలనీలో లయన్స్ క్లబ్ జనగామ సూ ర్య, సీనియర్ సిటిజన్స్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అ న్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. క్లబ్ చార్టర్ అధ్యక్షుడు, రీజియన్ చైర్మన్ లయన్ చందుపట్ల రవీందర్ రెడ్డి మార్గ దర్శనంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో హర్షనగర్ ప్రముఖులు, పలువురు సీనియర్ సిటిజన్స్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్ర్యమంలో దాత కేశోజు నిఖిల్, అఖిల దంపతులు, క్లబ్ సభ్యులు రవి నాయక్, లక్ష్మీనారాయణ, కిషోర్ కుమార్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, రామ్ దయాకర్, కాలని వాసులు బుక్క రమేష్, కొల్లూరి ఆనందం, రాజేందర్, శెట్టిపల్లి వెంకన్న, నర్సిరెడ్డి, కష్ణ, శ్రీనివాస్ లింగం, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు చొరవ తీసుకుని పనుల పూర్తి చేయాలి : కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఏ అధికారిని ఇబ్బంది పెట్టే ప్రసక్తి తనకు లేదని, చేసే పనిపై ప్రతీ ఒక్క అధికారి పట్టు కలిగి ఉండాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. మంగళ వారం మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ రాజ్ శాఖ అధి కారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా డుతూ నియోజకవర్గంలో పంచాయతీ రహదారులు బాగా దెబ్బతిన్నాయని అన్నా రు. గత నాలుగేళ్లుగా గ్రామీణ ప్రాంత రహదారులకు మరమ్మతులు జరగలేదని, అభివృద్ధిలు కాజు వేలు నిర్మాణం జరగలేదని తద్వారా ప్రజలకు అనేక రకాలుగా ఇబ్బందులు తరచుతున్నాయని అన్నారు. సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ సీడిపి, ఎస్సిపి, ఫ్లడ్ పునరుద్ధరణ పనులు గతంలో మంజూరైనప్పటికీ చాలా పనులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన పలు పనులు ప్రారంభం కాలేదని సెప్టెంబర్ నెలలో వీడిసి టెండర్లు పిలిచి నిలిచిన పనులను పూర్తి చేసే విధానం, అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సిఆర్ఆర్, ఎంఆర్ఆర్, ఎస్సిపీ, ఫ్లడ్ అభివృద్ధి పనులకు కలిపి సుమారు రూ. 170 కోట్ల అభివృద్ధి పనులకు నెల చివరలో మంజూరి వస్తాయని, త్వరితగతిన పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది జూన్ లోపు, ప్రజలకు మేలు కరమైన సేవలు అందిస్తా మన్నారు. నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్ శాఖ పరంగా ఏఈల కొరత ఉందని, మూడు నాలుగు రోజుల్లో నియోజకవర్గం పరిధిలో ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో ఏఈలు రాబోతున్నట్లు పేర్కొన్నారు.



ఏదేమైనా నియోజకవర్గ సమస్యలు తలెత్తకుండా అధికారులు సహకరించా లని గత కొన్నేళ్లుగా నియోజకవర్గంలో జరిగిన పనుల్లో తక్కువేనని జరగాల్సిన అ భివృద్ధి పనులు ఎక్కడా తగ్గకుండా అభివృద్ధి పనుల నాణ్యత ప్రమాణాలలో లో టుపాటు లేకుండా అధికారులు గుత్తేదారులతో పని చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, డీపీఓ స్వరూప, ఎస్ఈ కె. రఘు వీర్ రెడ్డి, ఈఈ శ్రీనివాసరావు, చంద్రశేఖర్, శంకరయ్య, డీఈఈ లు రాజగోపాల్, రవీందర్, శిరీ ష, ఎంపీడీఓ విజయశ్రీ, ఏఈ లు రామక్రిష్ణ రావు, శ్రీనివాస్, రూపావతి, కిరణ్ కుమార్, భార్గవి, దినేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపా ధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్త మ ఉపాధ్యాయ అవార్డు పొందిన జెడ్పీహెచ్ఎస్ నడికూడ ప్రధానోపాధ్యాయులు కే.హనుమంతరావుని, టీపీయు ఎస్ ఉపాధ్యాయ సంఘం ద్వారా ఉపాధ్యాయ అవార్డు పొందిన నడికూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఆర్.శివకుమార్ ను పాఠశా లలో ఘనసన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై న మండల తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్‌లు హాజరై ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్రవంతి,హెచ్ఎంలు కృపమ్మ, ఉ పాధ్యాయులు శ్రీనివాస్, జయ,సుమలత,శ్రవణ్ కుమార్, శ్రీనివా స్‌రెడ్డి, తిరు పతి, సుభాని, కుమారస్వామి, రాజు, అశోక్‌లు తదితరులు పాల్గొన్నారు.

స్కూలు అభివృద్ధికి పాల్పడుతున్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కిచెన్ సెడ్డుకు సంబంధించిన విషయాలను తోటి మిత్రులకు చేరవేయడంలో ప్రధాన పాత్ర పోషించుకుంటూ అందులో తాను కూడా సహాయం చేసి పాఠశాలకు కావలసిన ఉపకరణాలను అందిస్తూ అందులోనే ప్రభుత్వ పాఠశాలలు నడిపించడంలో ముందంజలో ఇలాంటి ఉపాధ్యాయులు ఉండడం పాఠశాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు గట్టు రామచంద్రం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గౌరవం

నవతెలంగాణ-జనగామ

ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తేనే వారికి గౌరవం, గుర్తింపు తప్పకుండా లభిస్తుందని మాజీ సర్పంచ్ కీర్తి లక్ష్మి నర్సయ్య అన్నారు. మంగళ వారం జనగామ మండలంలోని ప్రాథమిక పాఠశాల వెంకిర్యాలలో, ప్రధానో పాధ్యాయుడు బి.శంకర్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గత 13 ఏళ్లుగా పాఠశాలలో సేవలందించి,విద్యార్థుల ఆధ్యా త్మిక అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులు దూడల రమేష్, నల్ల లలిత, బక్క వి ద్యారాణి ఉపాధ్యాయులు ప్రమోషన్లు పొంది బదిలీపై వెళుతున్న సందర్భం గా పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం బత్తిని చొక్కయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ గర్దాస్ లక్ష్మి, ఉపా ధ్యాయులు రుద్రోజు మహేష్, జ్యోతి, వినోద రాణి, జగదాంబ, స్వరూపా, అలాగే ఆయాలు లక్ష్మి, ఎలేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని, ఉపాధ్యాయులకు సత్కారం చేస్తూ, వీడ్కోలు పలికారు.

మహిళా కమిషన్ సభ్యురాలిగా చిట్యాల శ్వేత

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా తెలం గాణ రైతాంగ సాయుధ పోరాట యోధురా లు చాకలి ఐలమ్మ మనమరాలు చిట్యాల శ్వేతను సీ ఎం రేవంత్ రెడ్డి నియమించారు. తెలంగాణ రై తాంగ సాయుధ పోరాట యోధురాలు సాకలి ఐల మ్మ 39 తొమ్మిదవ వర్ధంతిని పురస్కరించు కొని మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర మహిళా క మిషన్ సభ్యురాలిగా జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన శ్వేతకు అవకాశం క ల్పించారు. రాష్ట్ర మహిళా క మిషన్ సభ్యురాలిగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి, పాలకుర్తి ఎమ్మె ల్యే మామిడాల యశస్విని రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హను మాండ్ల ఝాన్సీ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-నడికూడ

మండలంలో వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవే త్తలు డాక్టర్ వీరన్న, శ్రావణ్ హరి, అశ్విని, పరకాల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వంగ రవీందర్, పరకాల వ్యవసాయ అధికారి సోమరాతి శ్రీని వాస్, నడికుడ వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ విస్తరణ అధికారులు రజాక్ ,రాకేష్, రామకృష్ణ, రైతులు శ్రీపతి చేరాలు లక్ష్మణ్ చారి, సతీష్ ఇతర రైతులు వరి పత్తి, మిర్చి పంటల క్షేత్ర సందర్శన చేశారు. ఇందులో భాగంగా వరి, పత్తి, మిర్చి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం కేంద్రానికి చెందిన సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు బోయిని శ్రీనివా స్ తల్లి బోయిని లక్ష్మి అనారోగ్యతో మరణించారు. మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, బూడిద సదానందం గౌడ్, మాజీ జడ్పీటీసీ గుడి వం శీధర్ రెడ్డి, పోరెడ్డి మల్లారెడ్డి, బుట్రెడ్డి రాజిరెడ్డి, విజయ మనోహర్ , కేమీడి సాయి మ ల్లయ్య, సంజీవరెడ్డి, కేమిడి బిక్షపతి, బర్ల మాధవీ కుమార్, రజిత ఉపేందర్ గౌడ్, గు గ్గిల నర్సయ్య, పిట్టల రాజు, చొక్క రెడ్డి , బెజ్జం ఆంజనేయులు , పడేదే రాజ శేఖర్ , వంగ ఉప్పలయ్య , కడకంచి రవి తదితరులు పాల్గొన్నారు

దొరల గడీలనెదిరించిన నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక తెలంగాణ వీర వనిత చి ట్యాల ఐలమ్మని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి అన్నారు. ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మండలంలోని తాటికొండలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘ నంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రె డ్డి, ఎడమ కట్టమల్లు, అ క్కనపల్లి సత్తయ్య అంజయ్య, వెంకటయ్య, వీరయ్య, రాజు, కొమురయ్య, దూదిపాల నరేందర్ రెడ్డి, రాములు, ఎడమ కట్టమల్లు పాల్గొన్నారు.

ట్రెంగ సంఘం తరుపున మేమే ప్రభుత్వానికి అందజేస్తాం

నవతెలంగాణ-సుబేదారి

ట్రెంగ సంఘం తరుపున మేమే రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు అందజేస్తామని ట్రెంగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి అన్నారు. వరద బాధిత సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో రవి మాట్లాడుతూ జె ఎ సి నాయకులు మన హ క్కుల గురించి అడిగేనాయకులులేరని, కానీ ఏ ఒక్క సంఘానికి సమాచారం తెలుప కుండా ఉద్యోగుల మూలవేతనం మాత్రం కట్ చేస్తాము అని ప్రభుత్వానికి తెలి యజే స్తారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టల విజయ్ బాబు, మాచుపెల్లి శేఖర్, తాళ్లూరి కష్ణ ప్రసాద్, కాసర్ల శ్రీనివాస్ రావు, బుక్యా నరసింహ నాయక్, మహ్మద్ సలీం పాష, మహ్మద్ మక్బూలి, మామునూరి వంశీధర్, ప్రచార కార్యదర్శి మ హ్మద్‌గౌస్, పెండ్లి రంజిత్ రెడ్డి, ఎద్దురామకృష్ణ, గగ్గి రాజు, హనుమకొండ అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య, పొట్లపల్లి రవీందర్ రావు, మేకల రమేష్ తదితరలుఉ పాల్గొన్నారు.

పోషణ మాస కార్యక్రమం

నవతెలంగాణ-తరిగొప్పుల

మండలపరిధిలోని బోజ్యాతండా,రుప్లతండా,అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మా సం సందర్భంగా మహిళ సంఘం సభ్యులకు ఆకుకూరలపై చిరుధాన్యాలపై పై మంగ ళవారం అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ బుజ్జి, స్వరూప, ఆయా స్వ రూప, రుకమ్మ సిద్దులు, హంస తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు యాకూబ్‌పాషా ఎంపిక

నవతెలంగాణ-లింగాలఘణపురం



జేఎస్ఎస్ హన్మకొండ లో మంగళవారం జరిగి న సబ్‌జూనియర్ హ్యాండ్ బాల్‌సెలెక్షన్స్‌లో మండ లంలోని నవాబుపేట హై స్కూల్ విద్యార్థి యాకూ బ్ పాషా వరంగల్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు హెచ్ ఎం ఎస్.సత్యనారాయణ తెలిపారు.రాష్ట్ర స్థాయి పో టీలకు ఎంపికైన విద్యార్థి, పీఈటీ కాసర్ల ఇంద్రసే నారెడ్డికి అమ్మఆదర్శపాఠశాల కమిటీ చైర్ పర్సన్ సిద్దిలక్ష్మి , నోడల్ అధికారి విష్ణుమూర్తి ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన కూతురు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రతి తల్లిదండ్రులు తమ అంతి మ సంస్కారాలు చేసేందుకు కొడుకు ఉండాలని కోరుకుంటారు. కొడుకు త లకొరివి పెట్టి పున్నామ నరకం నుం చి తప్పిస్తాడని భావిస్తారు. చివరకు ఆ కన్నవారు కన్నుమూస్తే అంతిమ సంస్కారాలు కూడా ఆ ఆడబిడ్డలే చేస్తుంటారు. తాజాగా అలాంటి ఘటనే ఎల్కతుర్తి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని చింతలపల్లి కి చెందిన హింగె అశోక్, పద్మ భార్యాభర్తలు. వీరికి హారిక, అక్షయ అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. హారికకు వివాహం జరిగింది. అక్షయ తల్లిదండ్రులతో ఉంటూ అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతోంది. పది రోజుల క్రితం అశోక్ కు గుం డెపోటు రావడంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. పరి స్థితి విషమించడంతో సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అశోక్ అంతిమ సంస్కారాలు చింతలపల్లి లో మంగళవారం జరిగాయి. అశోక్ కు కుమారులు లేకపోవడంతో పెద్ద కూతురు హారిక కుండపట్టి తండ్రికి అంతి మ సంస్కారాలు నిర్వహించింది. చిన్న కూతురు అక్షయ స్వయంగా తండ్రి కి పాడే మోసింది. అది చూసి ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. చింతలపల్లి విలేజ్ శోకసంద్రంలో మునిగింది. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి గుండె పోటుతో మతిచెందడం ఆ గ్రామస్తుల ను కలచివేసింది. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో స్నేహితులు, తోటి జర్నలిస్టులు, బంధుమిత్రులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు..